www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | మంగళవారం 04, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 167 | పేజీలు: 08 | వెల: 5/




## జూబ్లీహిల్స్ ఎన్నికతోనే కాంగ్రెస్ అరాచక పాలనకు అంతం

- బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత నవతా రెడ్డి
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్
- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే

7 లో..

## కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదు



- హరీష్‌రావు చిల్లర మాటలు మానుకోవాలి
- కేసీఆర్ పదేళ్లలో 1 లక్షా 86 వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు
- అందులో 1 లక్షా 5 వేల కోట్లు కాళేశ్వరం కోసమే
- కృష్ణాలో మన వాటా మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రా తరలించుకు పోతోంది.
- 299 టీఎంసీలు చాలు అని ఆనాడు హరీష్ సంతకం పెట్టి వచ్చారు
- ఎట్టి పరిస్థితుల్లో ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేస్తాం.
- మన్నెవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నాగర్ కర్నూల్,నవంబర్ 3(వార్త వేదిక సూర్య): 30 టీఎంసీల తరలింపు,3లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983 లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు మంజూరైంది. ఉమ్మడి రాష్ట్రంలో2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారు. మిగతా 2లో..

## టీడీపీ కార్యకర్తలు సానుభూతి చూపిస్తున్నారు

- ఫ్రీ బస్సు ఎక్కి రోజు షాపింగ్‌లు చేస్తున్నారు
- ఎమ్మెల్సీలో మేము గెలిచాం. అప్పుడు కూడా బీఆర్ఎస్ మాకు సపోర్ట్ చేసిందా?
- అజారుద్దీన్ ఓడిపోయినప్పుడు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు?
- వచ్చే ఎన్నికల్లో బీసీ సీఎం, పీఎం అని డిక్లేర్ చేసే దమ్ము కాంగ్రెస్ ఉందా!?
- సర్వే చేసినవాళ్లు బెడ్ రూమ్‌లో చేశారా? బాత్ రూంలో చేశారా?
- జాగృతి కుటుంబ సమస్య
- తెలంగాణ సమస్య కాదు.. డాడీ -డాటర్ సమస్య
- చిరంజీవి మోడీ అభిమాని
- మీడియాతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చిట్ చాట్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్‌లో కింగ్ అవుతున్నాం. అవతలి వాళ్ళు విమర్శిస్తారు కానీ మెచ్చుకుంటారా?




టీడీపీలోఉన్న కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థికి సానుభూతి చూపిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో త్రిముఖ పోటీ ఉంది. సర్వే చేసినవాళ్లు.. బెడ్ రూమ్‌లో చేశారా? బాత్ రూంలో చేశారా? అందరూ గెలుస్తాం అనే చెప్తాం. రాజకీయ పార్టీలు విమర్శలు చేసేటప్పుడు పరిమితి ఉండాలి. జూబ్లీహిల్స్‌కి, మిగతా 2లో..

# ప్రాణాలు తీసిన యమ'కింకర' లారీటిప్పరు!

- ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ టిప్పరు
- బస్సును కప్పేసిన కంకర
- 19 మంది మృతి, మరికొందరికి తీవ్ర గాయాలు
- కంకరలో కూరుకుపోయిన ప్రయాణీకులు
- ఘటనా స్థలిలో చెల్లాచెదురుగా మృతదేహాలు
- బంధువుల రోదనలతో మార్చురీ వద్ద విషాదం
- ప్రజాప్రతినిధులను వెళ్లగొట్టిన స్థానిక ప్రజలు
- మృతుల కుటుంబాలకు 5 లక్షలు, క్షతగాత్రులకు 2 లక్షల సాయం




చేవెళ్ల, (వార్త వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న కంకర లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన లారీ, బస్సుపై బోల్తా పడింది. లారీలోని కంకర మొత్తం ప్రయాణికులపై పడటంతో చాలామంది దాని కింద చిక్కుకుపోయారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.పటాన్‌చెరులోని క్రషర్ మిల్లు నుంచి కంకర లోడుతో వికారాబాద్‌కు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. టిప్పర్ డ్రైవర్ రోడ్డుపై ఉన్న గుంతను తప్పించే ప్రయత్నంలో.. వాహనంపై నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టినట్లు, టిప్పర్ డ్రైవర్‌ను మహారాష్ట్రకు చెందిన ఆకాశ్ కాంబ్లేగా గుర్తించారు.

ఈ దుర్ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తు న్నట్టు పేర్కొన్నారు. టిప్పర్ రాంగ్‌రూట్‌లో రావడం వల్లే ప్రమాదం జరిగినట్టు స్పష్టం చేశారు. రహదారిపై ఉన్న ఓ గుంతను తప్పించే ప్రయత్నంలో టిప్పర్ లారీ అదుపుతప్పి రాంగ్ రూట్‌లో వచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టినట్లు నిర్ధారించారు. మిగతా 2లో..

### టిప్పర్ వేగమే కొంప ముంచింది

- ఆర్టీసీ బస్సు డ్రైవర్ తప్పిదం లేదు
- ప్రకటన విడుదల చేసిన తెలంగాణ ఆర్టీసి



హైదరాబాద్,నవంబరు3 (వార్త వేదిక సూర్య): చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటనపై ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ప్రకటన విడుదల చేసింది. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని దర్యాప్తులో తేలిందని చెప్పింది. రోడ్డు మలుపులో అతివేగం వల్ల టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్ డ్రైవర్ మిగతా 2లో..



## ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి



న్యూఢిల్లీ: రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): చేవెళ్ల మండలంలో జరిగిన బస్సు ప్రమాదం తనను కలిచి వేసిందని ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన చోట దృశ్యాలు బాధ కలిగించాయని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తరుపున తగిన పరిహారంతో పాటు.. సాయం అందించే అన్ని చర్యలు చేపట్టాలని మంత్రులు, అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినపుడు ఆర్టీసీ తరపున అందించే ఇన్సురెన్సు తో పాటు బాధిత కుటుంబాలకు భరోసా నిచ్చే చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు.

## ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి!

రంగారెడ్డి, (వార్త వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లాలో సంభవించిన ఘోర బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించారు. తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్



ముగ్గురు కూతుళ్లు నందిని (డిగ్రీ ఫస్టియర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష (ఎంబీఏ) హైదరాబాద్ లో చదువుతున్నారు. ఇటీవల బంధువుల పెళ్లి ఉండటంతో సొంతూరుకు వచ్చారు. ఈ తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగింది.

## చేవెళ్ల బస్సు ప్రమాదంపై కేటీఆర్ దిగ్భ్రాంతి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 17 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందిం చాలని, మృతుల కుటుంబాలను, గాయ పడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## చేవెళ్ళ బస్సు బాధితులను పరామర్శించిన మంత్రి ప్రభాకర్

- పరిహారం ప్రకటన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): చేవెళ్ళ బస్సు బాధితులను మంత్రి పొన్నాం ప్రభాకర్ పరామర్శించారు. మృతులకు ప్రభుత్వం నుండి 5 లక్షలు ం ఆర్టీసీ నుండి 2 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా,



క్షతగాత్రులకు ప్రభుత్వం 2 లక్షల పరిహారం మంజూరు చేయనున్నట్టు ప్రకటన చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసు కున్నారు. బస్సు ప్రమాద దుర్ఘటనలో చనిపోయిన మృతదేహాలకు చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహణపై అధికారులతో మాట్లా డారు. ఎప్పటికప్పుడు ఆర్టీసీ, పోలీస్, వైద్యశాఖ అధికారులతో మాట్లా డుతూ సమన్వయం చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

- వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా
- బాహుబలి ప్రయోగంతో ఇస్రో ఘనత
- ఇరువురికి అభినందనలు తెలిపిన మోడీ

న్యూఢిల్లీ,నవంబరు3 (వార్త వేదిక సూర్య): ప్రైవేట్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వాతావరణం కల్పించేందుకు రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. మిగతా 2లో..





## కాళేశ్వరం కమీషన్‌తో బీఆర్ఎస్ కుట్ర!



- కాంగ్రెస్ ప్రభుత్వాన్నికూలదోయడానికి పన్నాగాలు
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కాళేశ్వరం అవినీతి సొమ్ము
- 500 రోజుల్లో ఎలా కూలుస్తారో చూస్తా...
- మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి చేసి సంపాదించిన లక్ష కోట్లను బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు రాజకీయాల్లో అడ్డదారిన ఉపయోగిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ప్రాణాలు తీసిన యమ'కింకర' లారీటిప్పరు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక



సాయం అందజేయ నున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయిన తర్వాత మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు సకాలంలో అప్పగించేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించా మని మంత్రి వివరించారు.

### ఎమ్మెల్యే యాదయ్య, సబిత, విశ్వేశ్వర్‌రెడ్డిపై జనం ఆగ్రహం

ప్రమాద స్థలాన్ని సందర్శించేందుకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ప్రజల నుంచి నిరసన సెగ తగిలింది. దానితో



యాదయ్య అక్కడి నుంచి వెనుదిరిగారు. ప్రమాదం జరిగిన చాలాసేపటి తర్వాత యాదయ్య ఘటనా స్థలానికి రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదంటూ ఎమ్మె ల్యేను నిలదీశారు. గతంలో ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. చేవెళ్ల ఆసుపత్రి వద్ద.. చేవెళ్ల ఆసుపత్రి వద్ద మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని బాధితులు ఘెరావ్ చేశారు. నిత్యం ప్రమాదాలు



జరుగుతున్నా రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై బస్సు కండక్టర్ కన్నీళ్లు పెట్టుకున్నారు. మీర్జాగూడ వద్దకు బస్సు రాగానే ఏం జరుగుతుందో క్షణంపాటు అర్థం కాలేదని, కన్నుమూసి తెరిచేలోపు ఘోరం జరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

### కన్నుమూసి తెరిచేలోపు ఘోరం: కండక్టర్

స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్న కండక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా మొత్తం 72 మంది ప్రయాణికులు ఉన్నారని తెలిపారు. మీర్జాగూడ వద్దకు బస్సు రాగానే ఏం జరుగుతుందో క్షణంపాటు అర్థం కాలేదని, కన్నుమూసి తెరిచేలోపు ఘోరం జరిగిపోయిందని కండక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# టీడీపీ కార్యకర్తలు సానుభూతి చూపిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్తాన్‌కి లింక్ పెట్టడం సరికాదు. ఇచ్చిందే రెండు.. ఫ్రీ బస్.. సన్న బియ్యం. సన్న బియ్యం కేంద్రం వాటా ఎక్కువ. ఫ్రీ బస్సు ఎక్కి రోజు షాపింగ్ లు చేస్తున్నారు. బజార్ లో ఎవరు నమ్మే పరిస్థితి లేదని, చెప్పులు ఎత్తుకపోయే వాళ్ళ లాగా చూస్తున్నారని స్వయంగా సీఎం చెబుతున్నారు.ఎమ్మెల్సీలో మేము గెలిచాం. అప్పుడు కూడా బీఆర్ఎస్ మాకు సపోర్ట్ చేసిందా? దేశంలో ఉన్న 7 బై ఎలక్షన్ కోసం ఒకేసారి అభ్యర్థిని ప్రకటించాం. మేము ముస్లింల మీద ప్రేమతో మంత్రి పదవి ఇవ్వలేదు. నేను ఎవ్వరికి హామీలు ఇవ్వలేదు.. మోడీ మీద నమ్మకంతో ఓటేసి గెలిపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం. ఎల్ అండ్ టి అగ్రిమెంట్ చేసు కున్నాక ప్రభుత్వం డిపిఆర్ ఇవ్వాలి. బీజేపీ కేంద్ర బిందువు.. బీజేపీ కాంగ్రెస్ ఒకటని బీఆర్ఎస్ అంటే.. బీఆర్ఎస్ -బిజెపి ఒకటని కాంగ్రెస్ అంటుంది. విజిలెన్స్‌తో విద్యా సంస్థల మీద దాడులు సరికాదు. ప్రభుత్వం మొండి వైఖరి విడి..ఇస్తా అన్న ఇంస్టాల్మెంట్ క్లియర్ చేయాలి. విద్యార్థులు నష్టపోకుండా చూడాలి. కాంగ్రెస్ వచ్చి రెండు సంవత్సరాల కాలంలో ఏనాడైనా యాజమాన్యాలను పిలిచి మాట్లాడారా? సౌకర్యాలు లేనప్పుడు కాలేజీలకు పర్మిషన్ ఎందుకు ఇస్తున్నారు?

2023లో అఫిడవిట్ చూస్తే అజారుద్దీన్ పై ఎన్ని కేసులు ఉన్నాయో తెలుస్తుంది. అనేక రకాల ఆరోపణలు పత్రికల్లో వచ్చాయి. ఓడిపోయినప్పుడు ఎందుకు మంత్రి పదవి లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్... అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీ ఉంది.

ఇప్పుడు ట్రయాంగిల్ ఫైట్ ఉంది. అన్ని రకాలుగా ఓట్లు డివైడ్ అవుతున్నాయి. అధికారంలో ఉన్న వాళ్లు గెలిస్తే, సీఎం గల్లి గల్లి తిరగాల్సిన పని లేదు. వాళ్ళ దగ్గర చెప్పడానికి ఏంలేదు కాబట్టే ఫ్రీ బస్ ఒక్కటే చెప్తున్నారు. సన్న బియ్యంకి 42 రూపాయలు కేంద్రం ఇస్తుంది

వచ్చే ఎన్నికల్లో బీసీ సీఎం, పీఎం అని డిక్లేర్ చేసే దమ్ము కాంగ్రెస్ ఉందా? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బీసీ సీఎం,పీఎం కాంగ్రెస్ చేయలేదు. బీసీలు రాజకీయంగా ఎదగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. కాంగ్రెస్ ఇన్నేళ్లు పాలించి ఎందుకు చట్టసవరణ చేయలేదు? బీసీ రిజర్వేషన్ విషయంలో కోర్టులో సరైన వాదనలు కాంగ్రెస్ వినిపించలేదు.

హైదరాబాద్ లో 20శాతం ఇండ్లకు కూడా వెళ్లి కుల గణన సర్వే చేయలేదు. ఏ బీసీ వర్గానికి ఎంత శాతం పోటీ చేయొచ్చన్నది చెప్పలేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్ లో మొత్తం వెళ్ళే పోటీ చేయొచ్చు. అది కాదు కదా? ఢిల్లీ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ అందరినీ ఏకం చేయడంలో విఫలం అయ్యారని.. కేజ్రీవాల్, కేసీఆర్ కేటీఆర్ సోషల్ మీడియాలో చెప్పారు. ఇవాళ కాకపోయినా రేపై నా కాంగ్రెస్- బీఆర్ఎస్ ఒకటి అవుతారు.

జాగృతి కుటుంబ సమస్య. తెలంగాణ సమస్య కాదు. డాడీ డాటర్ సమస్య. కవిత ఎవరిని తిట్టాలనుకుని, ఎవరిని తిడుతుంది తెలియట్లే. కాంగ్రెస్ తో గెలిచినవాళ్లకు రాజీనామా చేయకుండా మంత్రిని చేసింది బీఆర్ఎస్. రెండు పార్టీలు తోడు దొంగలు. రెండు పార్టీలు ఫిరాయింపు చట్టానికి తూట్లు పొడిచారు.

చట్టం తన పని తానూ చేయాలన్నదాంట్లో ముందు ఉంటాం. బీజేపీలోకి ఎవరు వచ్చి నా రాజీనామా చేసి రావాలి.

నువ్వు కొట్టినట్టు చేయి. నేను ఏడ్చినట్లు చేస్తా అనేలా రెండు పార్టీల వ్యవహారం ఉంటది. సీఎం మీటింగ్ పెట్టినంత మాత్రాన సినీ కార్మికులు కాంగ్రెస్‌కి ఓటేస్తారా? వాళ్ళు సమ్మె నోటీస్ ఇస్తే సీఎం బెదిరించారు. ఎవరి స్వేచ్ఛ వాళ్లకు ఉన్నప్పుడు ఎవరు ఎవరికైన ఓటేస్తారు. చిరంజీవి మోడీ అభిమాని. బీహార్ లో 100 శాతం గెలుస్తాం .. ప్రభుత్వం ఏర్పడుతుంది

తెలంగాణలో బీజేపీ బలపడొద్దని మజ్లిస్ లక్ష్యం. 7 అసెంబ్లీ ఒక్క పార్లమెంట్ తప్ప ఎక్కడా పోటీచేయరు. సికింద్రాబాద్‌లో 8 లక్షల మంది ఉన్నారు. పోటీ చేయరు. ఎవరు గెలిచిన సూట్ కేస్ లు ఇస్తే తీసుకుని దారుసలాం పోతారు.

## బిజెపి వస్తేనే భద్రత

- ఎంఐఎం-కాంగ్రెస్-బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయం
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో బీజేపీ మహా పాదయాత్ర

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం భారతీయ జనతా పార్టీ మహా పాదయాత్రను నిర్వహించింది. ఈ పాదయాత్రను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రహ్మత్‌నగర్ డివిజన్‌లోని పార్టీ కార్యాలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ, "జై బిజెపి" నినాదాలతో మారుమ్రోగించారు. అడుగడుగునా ప్రజల ఉత్సాహం రెట్టింపు అయింది. గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ రాంచందర్ రావు గారు పాదయాత్ర కొనసాగించారు. ప్రతి బస్తీలో, కాలనీల్లో బిజెపి రథసారధికి ఆత్మీయ స్వాగతం పలికారు.

జూబ్లీహిల్స్ ప్రజలతో బిజెపి నాయకులు నేరుగా మమేకమవుతూ, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పాలనల్లో జరిగిన అన్యాయాలను, ప్రజలతో చేసిన మోసాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం, అసమర్థత వల్ల పలు బస్తీల్లో చోటుచేసుకున్న సమస్యలను, వెనుకబాటును వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి విజయం సాధించేందుకు ఉత్సాహాన్ని, నమ్మకాన్ని మరింత పెంచింది. పాదయాత్ర సందర్భంగా రహ్మత్‌నగర్ నుంచి శ్రీరాంనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి అక్రమ పార్కింగ్‌లతో నిండిపోయి ఉందని, ఒకవైపు డ్రైనేజీ దుర్వాసనతో పాటు డస్ట్‌బిన్లు నిండిపోవడంతో చెత్త రోడ్డు మీద పేరుకుపోయి పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు రాంచందర్ రావు కి తెలిపారు.

పలు బస్తీల్లో డ్రైనేజీలు నిండిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. 420 హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అందరినీ మోసం చేసింది. రెండేళ్ల పాలనలో ఒక్కరికి కూడా మంచి జరగలేదు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లు కూలగొట్టుడు అనేలా భయపెడుతున్నారని ప్రజలు రాంచందర్ రావు కి విన్నవించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఇస్తామన్నారు, ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు, కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. రియల్ ఎస్టేట్ బంద్దైంది, ఆటో కార్మికుల కారోబార్లు దెబ్బతిన్నాయి, పరిశ్రమలు పారిపోతున్నాయంటూ ప్రజలు తమ సమస్యలను రాంచందర్ రావు కి వివరించారు. ఇదే సమయంలో ఎంఐఎం నాయకుల అండదండలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుచరులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, కత్తులతో దాడులు చేస్తున్నారని భయాందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. "బిజెపి వస్తే భద్రత లభిస్తుంది. ఎంఐఎం-కాంగ్రెస్-బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇక ముగింపు పలికే సమయం వచ్చింది. అభివృద్ధి,



భద్రత, పారదర్శకతను తీసుకొచ్చే బిజెపికి ఓటు వేయండి అని ప్రజలను కోరారు. భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు, బిజెపి నాయకులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పాదయాత్ర నిర్వహించారు. ఎటు చూసినా జనం, దారిపొడవునా అశేష అభిమానం.. చిరునవ్వుతో అడుగులు వేస్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను వింటూ, ప్రజల్లో ఆశలు చిగురింప జేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రాంచందర్ రావు



పాదయాత్ర కొనసాగించారు. అభిమానులతో ఫొటోలు దిగుతూ, ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.

రహమత్ నగర్‌లో పాదయాత్రలో రాంచందర్ రావు మాట్లా డుతూ.. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా మహా పాదయాత్ర నిర్వహించామ న్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు కమలం గుర్తు చూపించినప్పుడు ఓటు వేస్తామంటూ చెబుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లిహిల్స్ ఎన్నికల్లో బిజెపి తప్పకుండా గెలుస్తుందని నేను నమ్ముతున్నానంటూ ఆశాభావం వ్యక్తం చేసారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓటమి భయం వెన్నాడుతోందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి భయపడతున్నందునే ఎన్నికల ముందు మైనారిటీని మంత్రిని చేసి గంపగుత్తగా ఓ వర్గం ఓట్ల కోసం ఆరాట పడుతున్నాడని దుయ్యబట్టారు. చట్టపరంగా కరెక్ట్ అయినా ఓట్ల సమయంలో ఇలా చేయడం నైతికంగా తప్పని స్పష్టం చేశారు. బెదిరించి ఓట్లు కొల్లగొట్టా లని కాంగ్రెస్ చూస్తుండగా.. డబ్బులు వెదజల్లి ఓట్లు రాబట్టుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు.ఈ రెండు పార్టీలు ఒకటే.. రెండు పార్టీలు కలిసి బిజెపిని ఓడించాలని పన్నాగాలు చేస్తున్నారని ఆరోపించారరు. కాంగ్రెస్ పార్టీ జూబ్లిహిల్స్ ప్రజలను అంధకారంలో ఉంచుతోందని బిజెపి పాదయాత్ర సందర్భంగా మీడియాల లైట్లే మాకు వెలుగునివ్వడం గుర్తించాలని జూబ్లిహిల్స్ ప్రజలు మోసాన్ని అర్థం చేసుకునిబిజెపిని గెలిపిస్తారని రాంచందర్ రావు తెలిపారు.

జూబ్లీహిల్స్ ప్రజల విశ్వాసం, ప్రేమ, ఉత్సాహం – ఈ మహా పాదయాత్రను విజయవంతం చేశాయి. ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ ఈ ఉపఎన్నికలో విజయం సాధిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

### అధికారులను ఆదేశించిన సిఎస్

హైదరాబాద్,నవంబరు3(వార్త వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మిర్జాగూడ ప్రాంతంలో నేడు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .రామకృష్ణారావు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రమాదంలో గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మెరుగైన వైద్య సాయం కోసం హైదరాబాద్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అంబులెన్స్ లను అందుబాటులో ఉంచి బాధితులను ఆదుకో వాలని సిఎస్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్‌టిసి ఎండి నాగిరెడ్డి, రవాణాశాఖ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ పిజి విద్యలో 85శాతం లోకల్ విద్యార్థులకే

### జీవోలు విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,నవంబరు3(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో మెడికల్ పీజీ విద్య యాజమాన్య కోటాలో 85 శాతం సీట్లు ఇక తెలంగాణ విద్యార్థులకే దక్కనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు రెండు జీవోలు జారీ చేసింది. ఈ జీవో కారణంగా ఈ ఏడాది రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 318 మెడికల్ పీజీ, 70 డెంటల్ పీజీ సీట్లు దక్కనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పీజీ వైద్య కాలేజీల్లో 50 శాతం సీట్లను అఖిల భారత కోటాలో, మిగతా 50 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో స్థానికులతో భర్తీ చేస్తున్నారు. తెలంగాణలో ఉన్న 19 ప్రైవేటు పీజీ మెడికల్ కాలేజీల్లో 1511 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో సగం సీట్లను కన్వీనర్ కోటా కింద స్థానికులకు కేటాయిస్తున్నారు. మిగతా సీట్లను ఎంక్యూ1, ఎంక్యూ2 (ఎన్ఆర్ఐ), ఎంక్యూ3(ఇన్‌స్టిట్యూషనల్) కోటా కింద భర్తీ చేస్తారు. వీటిలో ఎంక్యూ 1 కింద 25 శాతం సీట్లు ఉండగా.. వీటన్నింటిని ఆలిండియా కోటాకే కేటాయించేవారు. అయితే ఎంక్యూ1లోని 85 శాతం సీట్లను స్థానికులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది.

# కాళేశ్వరం కమీషన్‌తో బీఆర్ఎస్ కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్‌లో మంత్రి పొంగులేటి పాదయాత్ర నిర్వహించారు. ఎస్.పి.ఆర్. హిల్స్ నుంచి జెండాకట్ట, కార్మికనగర్, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాళేశ్వరం కమిషన్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నకల్లో కాంగ్రెస్ ను ఓడించాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. ఆ అవినీతి సొమ్ముతోనే బీఆర్ఎస్ విచ్చలవిడి ప్రచారం చేస్తోందని ఆరోపించారు. 500 రోజుల్లో ప్రభుత్వాన్ని ఏమైనా జరగొచ్చునంటూ కేటీఆర్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ

రెండు సంవత్సరాలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి 500 రోజుల్లో ఎలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అవినీతి సొమ్ము ఏరులై పారుతుందని, ఓడిపోతామని తెలిసి ఆపార్టీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. విజ్ఞులైన ఈ ప్రాంత ఓటర్లు గత పదేళ్లలో ఆ నాటి ప్రభుత్వం ప్రజలకు, ఈ ప్రాంతానికి ఏమి చేసిందో గమనించి ఉచిత బస్సు మొదలు కొని ఎన్నోసంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు.

పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు భారాసా వలన ఏమి జరుగుతుందని ప్రశ్నిం చారు. మీ గల్లీల్లోకి వచ్చే భారాసా నాయ కులను ఇంతవరకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలంటూ ప్రశ్నించాలని మంత్రిగారు ప్రజలను కోరారు. ఈ మూడేళ్లే గాక మరో ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని, పేదోళ్ల కన్నీరు తుడిచేవరకు కాంగ్రెస్ విశ్రమించదని మంత్రి పొంగులేటి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి తాము ఇంతవరకు గ్రామీణ ప్రజలపై దృష్టి సారిం చామని ఇకపై పట్టణ పేదలకు ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

### కాంగ్రెస్‌లో చేరికలు

మంత్రి పొంగులేటి సమక్షంలో ఎస్‌పీఆర్ హిల్స్‌లో బీఆర్ఎస్ నుంచి ప్రేమ్ ఆధ్వర్యంలో 200 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బ్రహ్మశంకర్ నగర్‌లో బి.కళ ఆధ్వర్యంలో పదిమంది మహిళలు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరగా మంత్రి పొంగులేటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్మికనగర్‌లో ఆటో యూనియన్ అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో 200 మంది ఆటో డ్రైవర్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్వాగతం పలికారు. ఆటో కార్మికుల చేరిక సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సతీష్ ఆటోలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొద్దిదూరం ప్రయా ణించారు.

# భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఐసీసీ వన్డే వరల్డ్ కప్ సాధించిన భారత జట్టును, బాహుబలి రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపిన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సైన్స్‌కు సంబంధించిందని.. కానీ తొలుత క్రికెట్‌లో భారత్ సాధించిన అద్భుతమైన విజయం గురించి మాట్లాడుతున్నానన్నారు. భారత మొత్తం తమ జట్టు సాధించిన విషయంతో సంతోషంగా ఉందని.. మహిళల జట్టు తొలి ప్రపంచకప్‌ని సాధించిందని.. ఇందుకు తాను మహిళా జట్టును హృదయపూర్వకంగా అభినందిస్తున్నాన్నారు. విజయాన్ని చూసి గర్విస్తున్నానని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆ తర్వాత భారీ ఉపగ్రహాన్ని అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించినందుకు ఇస్రోను అభినందిం చారు. నిన్న భారత్ శాస్త్ర సాంకేతిక రంగంలో జెండా ఎగుర వేసిందని.. శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించారన్నారు. ఈ మిషన్, ఇస్రోతో సంబంధం ఉ?న శాస్త్రవేత్తలందరినీ తాను అభినందిస్తున్నానన్నారు. రూ.లక్ష కోట్ల నిధి ప్రైవేట్‌రంగంలో పరిశోధనలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ రోజు శాస్త్ర సాంకేతిక ప్రపంచంలో కూడా గొప్పరోజని.. 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు కలిసి కొత్తతరం శాస్త్ర సాంకేతిక రంగాలకు మార్గదర్శకత్వం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన అభివృద్ధి ఆవిష్కరణ పథకాన్ని ప్రారంభించామని.. దానికి రూ.లక్ష కోట్ల నిధిని కేటాయించామన్నారు. 'రూ.లక్ష కోట్లు మోదీ వద్దే ఉంటుందని మీరు అనుకోవచ్చు. అందుకే మీరు చప్పట్లు కొట్టడం లేదు. ఈ లక్ష కోట్లు మీ కోసం అంటూ శాస్త్రవేత్తలను ఉద్దేశించి అన్నారు. ఇది మీ సామర్థ్యాలను పెంపొందించడానికి. ఇది మీ కోసం కొత్త అవకాశాలను తెరవడానికి. ప్రైవేట్ రంగంలో కూడా పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడమే మా ప్రయత్నం' అని పేర్కొన్నారు. భారతదేశం హై రిస్క్, అధిక ప్రభావ పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోందని ప్రధాని తెలిపారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సైన్స్ అండ్ టెక్నాలజీకి శక్తి కేంద్రంగా ఎదగడానికి ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి తమ ప్రభుత్వం గణనీయమైన సంస్కరణలను చేపట్టిందన్నారు. ఒక దశాబ్దంలో పరిశోధన వ్యయం రెట్టింపు అయ్యిందని.. మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ, సముపార్జన విధానంలో గణనీయమైన సంస్కరణలు చేసిందని చెప్పారు.ఇది భారత్ ఆవిష్కరణ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, వృద్ధి–అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడానికి ప్రభుత్వం అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించిందని తెలిపారు. దశాబ్దం కిందట భారత్‌లో మహిళలు దాఖలు చేసే పేటెంట్ల సంఖ్య ఏటా వంద కంటే తక్కువగా ఉండేదని.. ప్రస్తుతం ఈ సంఖ్య 5వేలకు పెరిగిందన్నారు. భారత్‌లో ÷ఇఓ విద్యను అభ్యసిస్తున్న వారిలో 43శాతం మంది మహిళలు ఉన్నారని.. ఇది ప్రపంచ సగటు కంటే చాలా ఎక్కువ అని ప్రధాని వివరించారు.

# టిప్పర్ వేగమే కొంప ముంచింది

(మొదటి పేజీ తరువాయి)

కారణం కాదని స్పష్టం చేసింది. బస్ పూర్తి ఫిట్‌నెస్‌తోనే ఉందని.. డ్రైవర్ సర్వీసు రికార్డులోనూ గతంలో యాక్సిడెంట్లు లేనట్లు తేలిందని చెప్పింది. రోడ్డు మలుపు వద్ద అతి వేగంతో ఉన్న టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లుగా సంస్థ పేర్కొంది. సోమవారం తెల్లవారు జామున 4.40 గంటల ప్రాంతంలో తాండూరు నుంచి బయలుదేరిన ప్రైవేట్ హైర్ ఎక్స్‌ప్రెస్ బస్‌ను ఇందిరానగర్ సమీపంలో కంకర లోడ్‌తో ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టిన విషయం తెలిసిందే. దాంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. టిప్పర్ లారీ ఢీకొట్టడం బస్‌పై ఒరిగిపోవడంతో అందులో ఉన్న కంకర అంతా బస్‌లో ఉన్న ప్రయాణికులపై పడిపోయింది. దాంతో ఎక్కువ మంది ప్రయాణికులు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో బస్ డ్రైవర్ దస్తగిరి సైతం ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం తర్వాత ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్రో షా ఖాన్, ఆపరేషన్స్ ఇన్‌చార్జి ఈడీ శ్రీధర్, రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత, ఇతర సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు వివరించింది. గాయపడిన 25 మందికి మెరుగైన చికిత్స అందించాలని అధికార బృందం, అక్కడి డాక్టర్లను కోరిందని చెప్పింది. చనిపోయిన 19 మందిలో 5 గురు మహిళలు, 14 మంది పురుషుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పగించడం జరిగిందని చెప్పింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి ప్రభుత్వం తరుపున రూ.5 లక్షలు, ఆర్టీసీ నుంచి రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు తెలిపింది. గాయపడిన వారికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించిందని.. అలాగే, వాహనం ఇన్సురెన్స్ పాలసీ ద్వారా బాధితులకు తగిన మొత్తంలో పరిహారం చెల్లించడం చెప్పింది. ఈ దురదృష్టకర సంఘటనలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆర్టీసీ ఆకాంక్షించింది.

# కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 1968 కోట్లతో టెండర్లు ఇచ్చారు. టన్నెల్ బోర్ మిషన్ తో దేశంలోనే తొలిసారి ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు ఉపయోగిం చారు. 2014 వరకు కి.మీ టన్నెల్ పనులు పూర్తయ్యాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత పదేళ్లలో పది కి.మీ కూడా కేసీఆర్ పూర్తిచేయలేదు. రాజకీయ దురుద్దేశంతో హరీష్, కేసీఆర్ ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారు. ప్రపంచంలో 40 కి.మీ టన్నెల్ ఎక్కడా లేదు. ఇది పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుంది. ఆనాడు 2 వేల కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేది. ఇప్పుడు పెరిగిన అంచనాలతో 4600 కోట్లతో ఈ టన్నెల్ను పూర్తి చేయొచ్చు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదు. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదు. కేసీఆర్ పదేళ్లలో 1 లక్షా 86 వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు. అందులో 1 లక్షా 5 వేల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారు. కృష్ణాలో మన వాటా మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రా తరలించుకు పోతోంది. 299 టీఎంసీలు చాలు అని ఆనాడు హరీష్ సంతకం పెట్టి వచ్చారు. మన వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్ లో దీనిపై మేం వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నాం. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీలు తీసుకు వెళ్లే ప్రాజెక్టు ఎక్కడా లేదు. మేం అధికారంలోకి వచ్చాక పనులు మొదలు పెట్టాం. దురదృష్టవశాత్తు 8 మంది కార్మికులు చనిపోయారు. మాకు బాధ ఉన్నా ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ జూడో పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన జడ్పీ హైస్కూల్ విద్యార్థిని

**మోత్కూరు, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య):**
ఈనెల 1, 2 తేదీలలో హన్మకొండ జిల్లాలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ జూడో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9 తరగతి విద్యార్థినీ మహేశ్వరం విమలశ్రీ 36 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిందని మోత్కూరు సీనియర్ జూడో కోచ్ అన్నెపు వెంకట్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన విమలశ్రీ...నీ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె.దశరథరెడ్డి జిల్లాజూడో ఫౌండర్ పి బాలరాజు ఎం.ఈ.ఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కరాటే ఇన్స్ట్రక్టర్ కనుక రాజు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్ పోటీలలో కె.జి.బి.వి విద్యార్థులు ప్రతిభ

**మోత్కూరు, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య):**
ఈ నెల 1,2 తేదీలలో హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగిన 69వ, స్కూల్ గేమ్స్ జూడో పోటీలు నిర్వహించారని మోత్కూరు జూడో కోచ్ అన్నెపు వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు స్థానిక కేజీబీవీ పాఠశాలలకు చెందిన డి నిఖిత 40 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్, అలేఖ్య 40 కేజీల విభాగంలో బ్రాంజ్



మెడల్ ప్రవళిక 57 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ లను సాధించారని వెంకట్, పి.ఈ.టి జ్ఞాన సుందరిలు అన్నారు. జూడో పోటీలకు చక్కటి ప్రతిభను కనబర్చిన విద్యార్థులను జిల్లా స్కూల్ గేమ్ కార్యదర్శి కే దశరథ రెడ్డి, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, కేజీబీవీఎస్.ఓ. యాదమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

## కల్వర్టు నాణ్యత పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- బాజపా డిమాండ్**

**మోత్కూరు, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం గ్రామం నుండి దుపెల్లి వెళ్లే దారిలో ఉన్న కొనపంపు (ఓటి వాగు) పై కల్వర్టు నిర్మాణానికి (సి. డి. పి, డి .ఎం. ఎఫ్.టి.) గత ప్రభుత్వ హాయంలో పది లక్షల రూపాయలు





మంజూరైనాయి. ఈ 10 లక్షలతో నిర్మించిన నిర్మాణ మరమ్మతులు ఏలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఉండటంవల్ల కొద్దిరోజులకే రోడ్డు దెబ్బతిని ఆ దారులలో వెళ్లే రైతులు, ప్రజలు త్రీవఇబ్బందులు పడుతున్నారని భాజపా మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు ఈ దెబ్బతిన్న రోడ్లను ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కల్వర్టు నిర్మాణంపై ఉన్నతాధికారుల దృష్టికి ఏలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ కల్వర్టు నిర్మాణానికి బాధ్యులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాజపా మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్ ఉపాధ్యక్షులు భాజపా మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్,, మండల నాయకులు ముక్కాముల గణేష్, నాయిని ఉపేందర్, రైతులు వంగూరి కోరయ్య,ఏలుగు మత్స్యగిరి, ఏలుగు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## మూఢనమ్మకాల నిర్మూలనకు చట్టం తేవాలి -డాక్టర్ బైరి నరేష్

- ఉస్మానియా యూనివర్సిటీలో ఏంఎన్ఎస్ ఆధ్వర్యంలో ఆలోచన పండుగ
- డాక్టర్ నరేంద్ర దబోల్గర్ జయంతి యాదిలో కార్యక్రమానికి శ్రీకారం
- ఉమ్మడి రంగారెడ్డి, తెలంగాణ జిల్లాల వ్యాప్తంగా పాల్గొన్న మూఢనమ్మకాల నిర్మూలన సంఘం నాయకులు
- కార్యక్రమంలో ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాసం, బహుజనుల జ్ఞాన జాతర పోస్టర్ ఆవిష్కరణ, ధబొల్గర్ జీవిత విషయాలపై ఆలోచన
- త్వరలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలు
- మూఢ నమ్మకాలు నిర్మూలన చట్టం తీసుకురావాలి

**హైదరాబాద్/ ఉస్మానియా యూనివర్సిటీ /వార్తా వేదిక సూర్య:**
దేశంలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం అమలు చేయాల్సిన అవసరం ఉందని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరు నరేష్ అన్నారు. హైదరాబాద్లోని ఉస్మానియా యూనివర్సిటీలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో మహారాష్ట్ర వాసి ప్రముఖ హేతువాది, కవి రచయిత, అంధ శ్రద్ధ నిర్మూలన సమితి వ్యవస్థాపకులు డాక్టర్ నరేంద్ర దబోల్గర్ జయంతి సందర్భంగా ఆలోచన పండుగ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని వాటి భారినపడి ప్రజలు ఆర్థికంగా మానసికంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూఢనమ్మకాల నిర్మూలనపై చట్టాన్ని రూపకల్పన చేసి దానికి చట్టబద్ధత కల్పించి దేశంలో రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు.

మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషిచేసిన మహనీయుల ఆలోచనలు విస్తరింప చేసేందుకు ఎంఎన్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే మహారాష్ట్ర కు చెందిన ప్రముఖ హేతువాది డాక్టర్ నరేంద్ర ధబోల్కర్ జయంతి సందర్భంగా ఆలోచన పండుగ అనే కార్యక్రమానికి ఎమ్ ఎన్ ఎస్ స్వీకారం చుట్టిందని అన్నారు. నరేంద్ర దబోల్కర్ మహారాష్ట్రలో పుట్టి పెరిగిన వ్యక్తి అని, అతను వృత్తిపరంగా డాక్టర్గా ఎన్నో సేవలు అందించారని, సమాజానికి పట్టిన మూఢనమ్మకాలు అనే రోగాన్ని కూడా వదిలించాలని కంకణం కట్టుకొని అంద శ్రద్ధ నిర్మూలన సమితి అనే సంఘాన్ని స్థాపించి మహారాష్ట్రలో మూఢ నమ్మకాల బారినపడి నష్టపోతున్న సమాజాన్ని మేల్కొల్పుతూ చైతన్య పరచాడనీ అన్నాడు. ఆయన బ్లాక్ మ్యాజిక్‌కి వ్యతిరేకంగా చట్టం తీసుకురావాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని దానికోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన చేస్తున్న సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం కావడంతో ప్రజలు ఎంతో చైతన్యమయ్యారని, అది



గమనించిన మతవాదులు ఆయన్ని అలాగే వదిలేస్తే మా నమ్మకాన్ని ప్రశ్నించే స్థాయికి వస్తాడని గ్రహించి, మా మతాన్ని నమ్మే ప్రజలే తిరిగి మమ్మల్ని ప్రశ్నిస్తారని భయపడి ఆయన రోజువారి వాకింగ్ కి వెళ్లే సమయంలో అతన్ని తుపాకితో కాల్చి హత్య చేశారని అన్నారు . ఆయన మరణం ఆయన కోసం కాదని సమాజం కోసం అని ఆయన ఆశయాలను సాధించాలని ఉద్దేశంతో ఆయన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లాలని భావనతో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో ఆయన జయంతి సందర్భంగా ఆలోచన పండుగనే కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు , ప్రజలంతా కూడా మూఢనమ్మకాలు నమ్మకుండా శాస్త్రీయ హేతు బద్ధంగా ఆలోచించాలని సూచించారు.

మూఢనమ్మకాల నిర్మూలన చట్టం కోసం ఎమ్ ఎన్ ఎస్ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల నుండి అధిక సంఖ్యలో ఎంఎన్ఎస్ నాయకులు పాల్గొన్నారు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని పరిచయాలు చేసుకొని ఆలోచనలు పంచుకున్నారు . అనంతరం ఇద్దరు పిల్లలకి డాక్టర్ బైరి నరేష్, సుజాత టీచర్ అక్షరాభ్యాసం చేపించి, బహుజన జ్ఞాన జాతర పోస్టర్ను ఆవిష్కరించారు, ఇకముందు ఉమ్మడి హైదరాబాద్ పరిధిలో ఏం ఎన్ ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో హైదరాబాద్ పరిధిలో ఉండే ఎమ్ ఎన్ ఎస్ సభ్యులు, శ్రేయోభిలాషులు, సామాజిక ఉద్యమకారులు అందరూ పాల్గొనాలని సూచించారు, అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందకి డాక్టర్ బైరి నరేష్



సుజాత టీచర్ లు నరేంద్ర ధబోల్కర్ ఫొటో నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలల సంఘం జాతీయ సమన్వయకర్త సుజాత టీచర్, కేంద్ర కమిటీ సభ్యులు చెక్కర్ల నీలకంఠం, జ్యోతిబాగం జాతీయ అధ్యక్షులు బైరి అచ్యుత్ రాజ్, ప్రధాన కార్యదర్శి గోమాసా సందీప్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రారాల నాగరాజు, హైదరాబాద్ అధ్యక్షులు చెక్క నగేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గనిమల్ల శ్రీరాములు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు భూమిగారి చంద్రశేఖర్, రాష్ట్ర యూత్ ప్రచార కార్యదర్శి గుర్రాల నాగరాజు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు పోలుమురి రాజు, ఏం ఎన్ ఎస్ బోరబండ సోపతి క్లబ్ నాయకులు గుండమల్ల వెంకటేశ్వర్లు, చందుపట్ల వినయ్, వరుణాసుర, లక్ష్మణ్, గౌతమ్. రాష్ట్ర ,జిల్లా నాయకులు ప్రియాంక, వంకాయల శేఖర్, రమ్యశ్రీ ,ప్రశ్నోదయ్, జ్ఞానోదయ్, సిరివల్లి, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు మండలంలో నెలకొన్న సమస్యలపై బిజెపి శాసన పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి భాజపా మండల కమిటీ వినతి

**మోత్కూరు, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య):**
గత 20 ఏళ్ల నుండి రైతులు ఉపయోగపడే బునాదిగాని కాల్వకు కోట్ల రూపాయలు మంజూరైవుతున్నాయి కానీ....పాలక ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే తవ్వుతున్నారు...వదిలేస్తున్నారు. మండలం లోని ధర్మకాంటలు తప్పుడు తూకాలతో రైతులు నిలువునా దోచుకుంటున్నారు వెంటనే వాటిని క్వాలిటీ కంట్రోల్ అధికారులతో నెల నెల తనిఖీ చేయించి తప్పుడు తూకాలను శాశ్వతంగా సీజ్ చేయించాలి

మండలంలోని ఐకెపి సెంటర్లు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారు. దత్తప్ప గూడెం గ్రామం నుండి ఎన్ .హెచ్. 930 పి నేషనల్ హైవే నుండి ముషిపట్ల గ్రామం నుండి మోత్కూరు పట్టణం వరకు అధ్వానంగా ఉన్న రోడ్లను బి.టీ. రోడ్డుగా పునర్ని ర్మాణం చేయాలి.

ప్రధానమంత్రి సడక్ యోజన పథకం ద్వారా పాలడుగు గ్రామం నుండి ఎర్రకాల్వ , దుపెల్లి గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్డు వేయించాలి. పనక బండ గ్రామం నుండి ఖప్రాయిపల్లి వరకు బీటి రోడ్డు నిర్మించాలని వినతి పత్రం ఇచ్చినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ తెలిపారు. సోమవారం నాడు ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై ఆత్మకూరు (ఎం) పర్యటనకు వచ్చిన మహేశ్వర్ రెడ్డికి వినతి పత్రం రూపంలో ఇచ్చినట్లు చెప్పారు. ఆయా



సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి దృష్టికి తీసుకుపోయి త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, బిజెపి జిల్లా నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి, భీముడి తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మోత్కూరులో ప్రైవేట్ కళాశాలల నిరవధిక బంద్..

**మోత్కూరు, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య):**
ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడాన్ని ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల నిరవధిక సమ్మె ప్రారంభమైంది. దీంతో మోత్కూరు పట్టణంలో ఉన్న సంతోష్ ,సాయిరాం డిగ్రీ కళాశాలలు గేట్లకు తాళాలు వేసి మూసేశారు. ఉదయం కళాశాలలకు వచ్చిన విద్యార్థులు గేట్ల వద్దకు వచ్చి తిరిగి వెళ్లిపోయారు. దీనివల్ల విద్యార్థుల చదువులు ఆటంకం కలుగుతుంది. . టి.పి. డి ఎం.ఏ. యాజమాన్యం నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ బంద్ కొనసాజిస్తున్నట్లు . మాత్మ గాంధీ యూనివర్సిటీ ప్రవేట్ డిగ్రీ , పీజీ. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చౌగాని సత్యం గౌడ్ తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కళాశాలల యాజమాన్యం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులకు క్లాసులు నిర్వహించలేవి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు., రాష్ట్ర ప్రభుత్వం నుంచి 1200 కోట్ల రూపాయల బకాయిలు కావాల్సి ఉందని , కేవలం 300 కోట్లే విడుదల చేసి, మిగతా 900 కోట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. .విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవేదన**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పర్ లారీ ఢీకొనడంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 21 మంది దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఉత్తమ వైద్యం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.



## ప్రారంభ గదులకు నోచుకోని పాఠశాల...
# విద్యార్థులకు తప్పని తిప్పలు...

మోత్కూరు, నవంబర్ 03 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలోని ఉన్నట్టువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 ఏళ్ల క్రింద శిదిలావస్థకు చేరుకోవడంతో పాటు వర్షాకాలం వచ్చినప్పుడల్లా విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి .. ఈ విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ దృష్టికి స్థానికులు తీసుకపోగా ఈ పాఠశాలకు తమ ప్రభుత్వం నుంచి 2017బి18 సం....లో 21 లక్షలు మంజూరు చేశారని....ఆ నిధులతో ఆ పాఠశాల తరగతి గధులు పూర్తి చేసినట్లు మాదిగ విద్యార్థి సమాఖ్య ( ఎం.ఎస్.ఎఫ్) మండల అధ్యక్షులు జిట్ట గౌతమ్ తెలిపారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల ముందు భాగాన కూడా ప్రహరీ గోడ లేక ఇబ్బందులు పడుతున్నారని మరో మారు కిషోర్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రహరీ గోడ నిర్మాణానికి 2020బిబి2021 సం..లో మరో మారు 19 లక్షలు మంజూరు చేశారని చెప్పారు ఈ ప్రహరి గోడ కొంతమేర అసంపూర్తి ఉండగానే పాఠశాల ముందు గేటు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పాఠశాల తరగతి గదులను ప్రారంభం చేయడానికి అప్పటి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ప్రయత్నం చేశారని ఈలోగా ఎన్నికల కోడ్ వచ్చి ఆగిపోయిందన్నారు. ఈ పాఠశాల నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయినప్పటికీ నేటికీ ప్రారంభించకపోవడం దారుణమన్నారు. తాము ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లామని, స్థానిక ఎమ్మెల్యే నే పారంభిస్తారని వారు తెలియజేశారని గౌతమ్ పేర్కొన్నారు. పొడిచేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి.. ఈ పాఠశాల ప్రారంభానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఈ పాఠశాలను తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించాలని... అదేవిధంగా పొడిచేడు గ్రామానికి ఏలాంటి



నిధులు వచ్చిన రాజకీయాలకతీతంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆ పార్టీల నాయకులను గౌతమ్ కోరారు.






# మత్స్యగిరిగుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

వలిగొండ,నవంబర్ 03 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మత్స్యగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ నిధులతో ఘాట్ రోడ్డుకు ఇరువైపు నిర్మించిన రైలింగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి , వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకాల కిష్టయ్య,ఆలయ ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## శత జయంతి జరుపుకున్న
# వృద్ధురాలు శాంతమ్మ...

**బంధు మిత్రుల సమక్షంలో నేటి సమాజంలో శత జయంతిని జరుపుకోవడం అంత్యంత్య సంతోషకరం**

మోత్కూరు, నవంబర్ 03 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో నివాసముంటున్న ఓ శత వృద్ధురాలు ఎరుకల శాంతమ్మ తన 100వ జన్మదిన వేడుకలను కుమారుడు లక్ష్మయ్య, కోడలు రామనర్సమ్మ లక్ష్మయ్య రామ్ససమ్మ దంపతుల కుమారుడు, కోడలు సంతోష్ కుమార్బిఅనిత కుమారుడు , లక్ష్మయ్య దంపతుల కుమార్తెలు, అల్లుళ్ళు. బండి సుజాత, సతీష్ , స్వప్నబి నాగరాజు పుణ్యవతిబి ప్రమోద్ యాదమ్మ కుమారులు నర్సయ్యబిశ్రీను ఇతర బంధుమిత్రుల సమక్షంలో సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. పుట్టినరోజు జరుపుకున్న సందర్భంగా శాంతమ్మ వార్త వేదిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ నా భర్త సుమారు 8 ఏళ్ల క్రితం ఆకాల మృతి చెందారని తెలిపారు..

కుమార్తె, కుమారుడుల నుంచి ఏలాంటి ఇబ్బందులు లేవని, ఇప్పటికీ తాను వంటచేసుకొని సొంతగా ఇంటి పనులు చేసుకుంటున్నానని తెలిపారు.. నాటి రోజులల్లో సద్దన్నం, గంజి,తో పాటు వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్తుంటే వివిధ రకాల చెట్లకు ఉన్నట్టువంటి పండ్లు పలహాలు, తిని బ్రతికమని.. నేటి రోజులల్లో మనం తినే ఆహార పదార్థాలను అన్ని కల్తీ జరుగుతున్నాయని తద్వారా ఇప్పుడున్న ప్రజలు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ 60 ఏళ్లలోపే అనేకమంది మరణిస్తున్నారని, మరి కొంతమంది అయితే 30 ఏళ్ల లోపే మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజ జీవితంలో వందేళ్లు పూర్తి చేసుకున్న శాంతమ్మకు వార్తా వేదిక సూర్య కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తుంది... ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించింది.

# ఈ నెల 6న తహశీల్దార్, ఎక్సైజ్ కార్యాలయాల ముందు ధర్నాలు జయప్రదం చేయండి

మోత్కూరు, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య): గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 6న తహశీల్దార్, ఎక్సైజ్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య కోరారు. సోమవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.5000 పింఛన్ ఇవ్వాలని,, ప్రమాదవశాత్తు భర్త మరణిస్తే అతని పింఛన్ భార్యకు వర్తింపజేయాలన్నారు. 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమిని ప్రతి మండలానికి గీత కార్మికుల కోసం



ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికులకు తక్షణమే రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అంజయ్య డిమాండ్ చేశారు.





# ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో మూడవరోజు ముగిసిన క్రీడోత్సవాలు

**పట్టుదలతో లక్ష్యాన్ని సాధించుకోవాలి**

**చెడు అలవాట్లకు దూరంగా ఉండండి**

**విద్యా సంస్థల డీన్ రామారావు**

మొయినాబాద్, నవంబర్ 03 (వార్తా వేదిక సూర్య): విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని ఒక గోల్ పెట్టుకోవాలని పట్టుదలతో సాధించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని విద్యా సంస్థల డీన్ రామారావు, పేర్కొన్నారు. మూడు రోజులుగా ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో కొనసాగుతున్న స్పోర్ట్స్ మీట్ ఉత్సవాలు సోమవారం మూడవ రోజు ముగిశాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు కార్యక్రమాన్ని నిర్వహించారు.బహుమతులు, షీల్డ్ ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో చెడు అలవాట్లకు అలవాటు పడుతున్నారని అలాంటి వాటికి చాలా దూరంగా ఉండాలని అన్నారు ఎన్టీఆర్ విద్యాసంస్థలో నాణ్యమైన విద్యతో



పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరచాలని సూచించారు. సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో పాలుపంచుకోని తిరగగలిగినప్పుడే దైర్యంగా దేనినైనా ఎదిరించగలరని పేర్కొన్నారు. క్రీడల పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోని ఓటమిని పొందిన విద్యార్థులు గెలుపు కోసం లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. మూడు రోజుల పాటు జిల్లాస్థాయి స్పోర్ట్స్ కు సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఎన్టీఆర్ విద్యార్థిని పి స్నేహ స్పోర్ట్స్ లో కెప్టెన్‌గా ఎన్నికైనందుకు స్కూల్ యాజమాన్యం తండ్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డీన్ రామారావు, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జోజిరెడ్డి, , ఏవో సురేష్, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ మట్టయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ పాఠశాలల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.

మోత్కూరు, నవంబర్ 03 (వార్తా వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వల్లలా నవీన్ యాదవ్ గెలుపు కోసం తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో ని తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సోమవారం నాడు బోరబండ డివిజన్ లోని 7 బూత్ రాజ్ నగర్ లో ఐదు బూత్‌లు, మధుర నగర్ బస్తిలో రెండు బూత్ లలో



ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మందుల సూర్య కిరణ్, ఇటీకాల చిరంజీవి, మోత్కూరు మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్,, బాలెంల సైదులు,, శ్రీనివాస్ రెడ్డి,ఆయా మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఇల్లును కూల్చివేశారని నిరసిస్తూ రోడ్డుపై
# కుటుంబ సభ్యులతో రాస్తారోకో...

మోత్కూరు,నవంబర్ 03 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంని చెందిన మహమ్మద్ పక్కీర్ అహమ్మద్ కాశవారి గూడెం లో గత 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూమిలో నివాసం ఉండేందుకు సర్వేనెంబర్ 402 లో 242 గజాల భూమిలో గుడిసె వేసుకొని నివాసం ఉంటుండగా గత 10 సంవత్సరాల క్రితం దశలవారీగా తన ఇంటి నిర్మాణం చేపట్టానని , 2020 లో ఆ స్థలం తనదేనని అడ్డగూడూరు మండలం కోటమర్తి చెందిన బెల్లె నగేష్ తనకు ప్రభుత్వం క్రీడాకారుల కోటాలో కాశవారి గూడెంలో సర్వే నెంబర్ 402 లో 242 గజాల భూమిని కేటాయిచారని ఈ భూమి నాదేనని ఈ స్థలాన్ని ఖాళీచేయాలని తహసీల్దార్ ను సంప్రదించగా సోమవారం నాడు తహశీల్దార్ ఉన్నతాధికారుల అనుమతులతో తన ఇంటిని మున్సిపాలిటీ సిబ్బంది జేసిబి సహాయంతో నేల మట్టం చేశారు.




పకీర్ అహ్మద్ తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో తమకు చావే శరణ్యమని రోదిస్తూ మోత్కూరుబిబితిరుమలగిరి రోడ్డుపై బైటాయించారు. భాదిత కుటుంభం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సర్ది చెప్పడంతో రాస్తారోకో విరమించారు.

ఈ సందర్భంగా భాదిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ కోటమర్తి చెందిన బెల్లె నగేష్ క్రీడాకారుల కోటాలో మోత్కూరు కాశవారి గూడెంలో నే కాకుండా భువనగిరి పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీలో డబల్ బెడ్ రూం కూడా ప్రభుత్వం సమకూర్చిందని ఒకే వ్యక్తి కి రెండు చోట్ల ప్రభుత్వం ఏలా కేటాయిస్తారని, ప్రశ్నించారు. నగేష్‌కు భువనగిరి కేంద్రంలో డబల్ బెడ్ రూం ఇచ్చి మోత్కూరు కాశవారి గూడెంలో తమకు స్థలంను ఇప్పించాలని కోరారు.

# జూకల్ మాజీ సర్పంచ్ ఏనుగు వేణు రెడ్డికి నివాళులర్పించిన తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య): జూకల్ మాజీ సర్పంచ్ ఏనుగు వేణు రెడ్డి కి నివాళులర్పించి పూలమాలవేసి వీడ్కోలు తెలుపుతూ అంతిమయాత్ర, అంత్యక్రియ కార్యక్రమాలలో నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి లు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "వారి మేధాశక్తి, దయాగుణం, రాజకీయ అనుభవం,



మంచితనం మరువలేనివి. ఒక గొప్ప మనిషిని కోల్పోయాం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# మానవత్వం చాటిన పోలీస్..

## దొరికిన డబ్బు బాధితునికి అందజేత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 03(వార్త వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా కేంద్రం.. దొరికిన నగదు రూ.1.50 లక్షలు బాధితునికి అందజేసిన పోలీసులు సూర్యాపేట పట్టణంలో బంగారం షాపు ఓపెనింగ్ సందర్భంగా ప్రజలు ఎక్కువగా వస్తారనే ఉద్దేశ్యంతో స్పెషల్ పార్టీ మరియు క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు, సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అక్కడకి వచ్చిన ఒక వ్యక్తి నగదు రూ.1,50,000/- పోగొట్టుకోగా అవి అక్కడ విధుల్లో ఉన్న సూర్యాపేట జిల్లా క్రైమ్ పార్టీ శ్రీరాములు, అర్మడ్ హెడ్ కానిస్టేబుల్ లింగయ్య కు దొరికినవి.. దొరికిన నగదును సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది సాయంతో బాధితునికి అందజేయడం జరిగినది. బాధితుడు మోతే మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగినది. నిజాయితీ చాటుకున్న సూర్యాపేట క్రైమ్ పార్టీ హెడ్ శ్రీరాములు, హెడ్ కానిస్టేబుల్ లింగయ్య, క్రైమ్ పార్టీ సిబ్బంది ను పోలీసు అధికారులు, పౌరులు అభినందించారు

## ఫిక్ జామ్ అవుతున్న ప్రదేశాన్ని

# పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నల్లగొండ, నవంబర్ 3 (వార్తా వేదిక సూర్య):** జాతీయ రహదారి 65 పై వర్షం నీరు కారణంగా చిట్యాల రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ జామ్ అవుతున్న ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సోమవారం పరిశీలించారు.గత కొన్ని రోజులుగా కురుసిన వర్షాల కారణంగా



చిట్యాల రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ వద్ద నీరు నిలవడంతో వాహనరాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగడంతో నేషనల్ హైవే, ఫైర్, రెవిన్యూ, మున్సిపాలిటీ తదితర సంబంధత అధికారుతో నీరు నిలవడానికి గల కారణాల పై సంబంధత అధికారులతో చర్చించి ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అక్కడ నీరు నిలవకుండా శాశ్వత ఏర్పాట్లు చేసేలా సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, నార్కట్పల్లి సీఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో

# తాసిల్దార్‌కి వినతి పత్రం

**నాంపల్లి నవంబర్ 03(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా,నాంపల్లి మండలంలో డిప్యూటీ తాసిల్దార్ కి రిప్రజెంటేషను ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్స్ విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థలో రిజర్వేషన్స్




పెంచాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి కేంద్రం పై ఒత్తిడి చేసి 9 వ షెడ్యూల్‌లో చేర్చి అమలు చేయాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిరంజీవి,రమేష్,శివ పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు

## నేరెళ్లపెల్లి గ్రామ ప్రజలు తాసిల్దార్‌కు వినతి పత్రం

**నాంపల్లి, నవంబర్ 03(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం నేరెళ్ల పెల్లి గ గ్రామానికి చెందిన మూలగుట్ట నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి మా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మూలగుట్ట నుండి మట్టి ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది వ్యక్తులు మరియు కాంట్రాక్టర్లు దౌర్జన్యంగా టిప్పర్లతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అందరూ కలిసి మట్టిని తరలించే వ్యక్తిని ఆపటానికి వెళ్లారు మీరు ఏం చేసుకుంటారు చేసుకో




ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోమని దుర్భాషలాడారు మీరు ఏ అధికారికి చెప్పుకుంటారు చెప్పుకోమని అంటున్నారు మా గ్రామస్తులందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అక్రమంగా తీసుకెళ్తున్నారని వెంటనే తరలింపును ఆపి సదర్ కాంట్రాక్టు పై చర్యలు తీసుకోవాలని నేరెళ్ల పెల్లి గ్రామం ప్రజలు నాంపల్లి తాసిల్దార్ కి వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో కె లింగస్వామి, ఏ రాజు, తదితరులు పాల్గొన్నారు.







# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కోసం ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వే ప్రారంభం

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నవంబర్ 3(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రగతి దిశగా అడుగులు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, సైన్స్ ఆధారిత పద్ధతుల్లో నీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తోంది ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ (సజ్జల కలువ బీహెవియర్ కెనాల్) టన్నెల్ నిర్మాణ పనుల భద్రతా అంశాలపై సమగ్ర పరిశీలన కోసం ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ (హెలిబోర్న్ మాగ్నెటిక్) సర్వే నేడు ప్రారంభమైంది. ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ , అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ సమక్షంలో ఎన్‌జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) ఆధ్వర్యంలో ప్రారంభించారు

ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ

ఈ సర్వేలో భాగంగా 200 కిలోమీటర్ల మేర హెలికాప్టర్ ఫ్లైయింగ్ షెడ్యూల్ రూపొందించబడిందని. 24 మీటర్ల వ్యాసంతో ఉన్న స్పెషల్ ట్రాన్స్‌మిటర్ సాయంతో భూమి అడుగున 1000 మీటర్ల లోతు వరకు జియోలాజికల్ డేటా సేకరించనున్నారని తెలిపారు. ఈ హైటెక్ సర్వే ద్వారా టన్నెల్ మార్గంలో ఉన్న షీర్‌జోన్‌లు, నీటి ప్రవాహాలు, భూగర్భ లోపాలు వంటి అంశాలను ఖచ్చితంగా గుర్తించవచ్చని అన్నారు. టన్నెల్ భద్రత, నాణ్యతకు శాస్త్రీయ ఆధారిత మానిటరింగ్ ద్వారా ఇది ప్రపంచ స్థాయి ఇంజినీరింగ్ ప్రాజెక్టుగా నిలుస్తుందని. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి అయితే అది ప్రపంచ రికార్డ్ స్థాయిలో నమోదుకానుందని తెలిపారు

2025 ఫిబ్రవరిలో జరిగిన దుర్ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం అత్యంత జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు. ఈ దిశగా సాంకేతిక కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించగా, టన్నెల్ పనులను మరింత శాస్త్రీయంగా కొనసాగించేందుకు లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్ ని ప్రత్యేక సలహాదారుగా, కర్నల్ పరక్షిత్ మెహ్రా గారిని టన్నెల్ స్పెషలిస్టుగా నియమించారని గుర్తు చేశారు. టన్నెల్ నిర్మాణం విజయ వంతమైతే, తెలంగాణ రాష్ట్రం ప్రపంచ ఇంజినీరింగ్ మ్యాప్‌లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది కేవలం నీటి ప్రాజెక్టు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టని అభివర్ణించాడు

దేవరకొండ, అచ్చంపేట నియోజకవర్గాల మధ్య సజావుగా అనుసంధానం ఏర్పడేలా వంతెనలు, రహదారులు, అనుబంధ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయనున్నామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ప్రజల అభివృద్ధి, ప్రాజెక్టుల భద్రత, సాంకేతిక నైపుణ్యం ఈ మూడింటిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నని అన్నారు

# రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి

## - గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 3 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి వివిధ మండలాలకు వెళ్లే రహదారులు గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి వెంటనే గుంతల మయమైన రహదారులలో గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర రావు గారికి వినతి పత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి రామన్నపేటకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి రాత్రి సమయాలలో వర్షం పడ్డ సమయంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు అంగవైకల్యం పొందిన సందర్భాలు అనేకం ఉన్నాయని ప్రధానంగా భువనగిరి నుండి రామన్నపేట మీదుగా చిట్యాల నల్లగొండ జిల్లాకు భారీ వాహనాలు ప్రయాణం చేస్తుంటాయి అలాంటి రోడ్డు గుంతల మయంగా మారడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా భువనగిరి జిల్లా కేంద్రం నుండి జగదేవపూర్ వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది దీనిపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే పరిస్థితి లేదని వారు అన్నారు. దుర్మార్గమైన పరిస్థితి జిల్లా కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యింది అధికారులు వెళ్లే రహదారి ఈ రకంగా ఉంటే కనీసం పట్టించుకునే నాధుడు లేడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




వెంటనే యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి ఇతర మండలాలకు గ్రామాలకు వెళ్లే గుంతల మయంగా మారిన రహదారులను గుంతలను పూడ్చి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు వీరితో పాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు పాల్గొన్నారు.







## జూబ్లీహిల్స్ పర్యటనలో రేవంత్ రెడ్డి హిందువులపై చేసిన

# అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం


**చౌటుప్పల్ నవంబర్ 3 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారిపై స్థానిక బస్టాండ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎలక్షన్ లో ప్రచారంలో భాగంగా హిందు,వుల పైన భారత దేశ సైనికుల పైన అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి సీఎం రేవంత్ రెడ్డి పుటకు కో పార్టీ మరే రేవంత్ రెడ్డి భారత సైన్యం యొక్క చరిత్ర తెలియని మూరు?డు ఆపరేషన్ సింధూరపైన అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ మీద ఉన్నటువంటి ప్రేమ పుట్టిన దేశం మీద లేకపోవడం సిగ్గు శేటు ఎంఐఎం పార్టీ ఓటు బ్యాంకు కోసం హిందువుల పైన భారతీయ జనతా పార్టీ పైన నోటికొచ్చినట్టు మాట్లాడడం సరికాదు పూటకో పార్టీ మారుస్తూ రేవంత్ రెడ్డి తన అవసరం కోసం ఎంతకైనా దిగజారే విధంగా మాటలు మాట్లాడుతున్నారు.

గతంలో భారత సైన్యం యొక్క పోరాటాన్ని అవమానపరిచి మాట్లాడిన కేసీఆర్ కి తెలంగాణ ప్రజలు చెప్పిన గుణపాటమే కాంగ్రెస్ పార్టీకి అదేగతి పడుతున్నది అని అన్నారు.. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ దూడల బిక్షం గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్ యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్ కట్ట కృష్ణ లగోని పాండు పోట్టబత్తిని బాలరత్నం పులిగిల్ల శ్రీనివాస్ చారి అల్మాస్పేట గౌతమ్ గుర్రం రవీందర్ పాలాది పాండు మద్దోదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో మణిముఖర జ్యూయలరీ షాప్ ప్రారంభం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 03(వార్త వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో సినీ వాతావరణం నెలకొంది. ప్రముఖ సినీ నటి, జబర్దస్త్ ఫేమ్ అనసూయ భరద్వాజ్ ఘనంగా మణిముఖర గోల్డ్ అండ్ జ్యూయలరీ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ వద్ద పెద్ద సంఖ్యలో అభిమానులు, మహిళలు, యువత సందడి చేశారు.

అనసూయను చూడటానికి జనం ఎగబడ్డారు. అనసూయ మాట్లాడుతూ "వినియోగదారుల మన్ననలు పొందినంతవరకే వ్యాపారాలు కొనసాగుతాయి. నాణ్యత, నమ్మకం కలగలసినప్పుడు మాత్రమే ప్రజల విశ్వాసం పొందవచ్చు" అని తెలిపారు. సూర్యాపేటలో రాష్ట్ర రాజధానికి ధీటుగా ఇటువంటి అద్భుతమైన జ్యూయలరీ షాప్ ప్రారంభమవడం అభినందనీయం అని కితాబు పలికారు.ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు తెడ్ల కిషోర్, వారి కుటుంబ సభ్యులు,సూర్యాపేట వ్యాపారవేత్తలు, ప్రము ఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని, షాప్ యజమానులను అభినందించారు. మణిముఖర గోల్డ్ షాప్ సరికొత్త డిజైన్లు, ప్రత్యేక ఆఫర్లు, నాణ్యమైన సేవలతో వినియోగదారుల ఆకర్షణగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు





## చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం**

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్**

మైలర్‌దేవ్‌పల్లి నవంబర్ 03 (వార్త వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల తాండూరు మీర్జాపురం నుంచి ఆలూరు వెళ్తున్న సమయంలో ఈరోజు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయం అని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ ప్రారంభించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ తరపున డిమాండ్ చేశారు. అలాగే, మృతుల కుటుంబాలకు తక్షణమే రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా, ప్రభుత్వం తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేసింది.

## కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం వెంటనే ఇవ్వాలి

**మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ డిమాండ్**

భువనగిరి, నవంబర్ 03 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీని వెంటనే నిలబెట్టుకోవాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున భువనగిరిలోని జిల్లా కార్యాలయంలో మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సమావేశం సోమన సబిత అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా బండి జంగమ్మ మాట్లాడుతూ రాష్ట్ర




ప్రభుత్వం ప్రకటించిన విధంగా 6 గ్యారంటీ లోని గ్యాస్ సబ్సిడీ మరియు నెలకు ప్రతి మహిళా కుటుంబానికి 2500 వెంటనే ఇవ్వాలని, వితంతు మరియు ఒంటరి మహిళ పెన్షన్ లను వెంటనే మంజూరు చేయాలని, నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు మహిళలకు పై జరుగుతున్న దాడులు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆమె ఆరోపించారు
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి, నాయకులు వడ్లకొండ భారతమ్మ, మాటూరి జానమ్మ, మాధవి, చిట్టి, సంధ్యారాణి, రజిత, జయమ్మ, ధనలక్ష్మి, మంగమ్మ, పుష్ప, సౌందర్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మీర్జాగూడ బస్సు రోడ్డు ప్రమాద ఘటన దురదృష్టకరం

**మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**

**21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరం**

**వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా**

**యాదాద్రి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారి పలుసం రమేష్ గౌడ్**

గుండాల, నవంబర్ 03 (వార్తా వేదిక సూర్య): చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద రోడ్డు బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకరమని యాదాద్రి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారి పలుసం రమేష్ గౌడ్ పేర్కొన్నారు. బస్సు ప్రయాణికులపై టిప్పర్ లో ఉన్న కంకర



పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన తీవ్ర విషాద ఘటన కలిచివేసిందని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## భారీ వర్షంతో.. నీట మునిగిన వరి పంటలు.. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకోలు

మోత్కూరు, నవంబర్ 03 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు మండల పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రధానంగా సదర్శాపురం గ్రామం,లో కొమ్మూరి బావి పరిసర ప్రాంతాల్లోని చెరువుకింద ఉన్న పొలాలు ముంపుకు గురయ్యాయని ఆయా ప్రాంతాల రైతులు తెలిపారు. ఈ ముంపుతో రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు ఆ గ్రామానికి చెందిన .దొండ శ్రీశైలం, కొమ్మూరి కరుణాకర్ రెడ్డి, కొమ్మూరి వెంకటరెడ్డి, కొమ్మూరి నర్సిరెడ్డి, కొమ్మూరి యాదిరెడ్డి పలువురు రైతుల భూములు కలిపి సుమారు 12 ఎకరాల వరి పంట పూర్తిగా నీట మునిగిపోయింది. ఈ రైతులలో కొమ్మూరి యాదిరెడ్డి పొలం పూర్తిగా అడ్డం పడటంతో పంట మొత్తం నాశనమైపోయింది. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నష్టపోయిన .రైతు




లకుప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, బాధిత రైతు లకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మోత్కూరు,నవంబర్ 03 (వార్త వేదిక సూర్య): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జె. ఏ.సి. పిలుపు మేరకు సోమవారం నాడు వ్యవసాయ మార్కెట్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీసీ జేఏసీ నాయకులు తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీలకు 42 శాతం. రిజర్వేషన్లను ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు.

రానున్న పార్లమెంట్ శీతాకాలపు సమావేశాల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ చేర్చి చట్టబద్ధంగా చేయాలని., రిజర్వేషన్లు సబ్ కేటగిరి ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పదవుల్లో బీసీ ,ఎస్సీ ,ఎస్టీ కులాలకు 90% ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు పోచం సోమయ్య, కలిమెల నర్సయ్య, అవిశెట్టి ఆవిలిమల్లు తండ సత్తయ్య ,ఎడ్ల నరేష్, బయ్యని పిచ్చయ్య, మన్నె అంజయ్య , బయ్యని రాజు, మందుల సురేష్, గసగాని నర్సిం హ్మ, శివార్ల శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి మైసయ్య పోలినేని స్వామి రాయుడు, నిలిగొండ మత్స్య గిరి, మజీద్ మొరిగాల సురేష్, ఉప్ప లయ్య శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.





## నవంబర్ 8న చంద్ర పుల్లారెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయండి

**సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ**

నల్లగొండ, నవంబర్ 3 (వార్తా వేదిక సూర్య): భారత విప్లవోద్యమ అగ్ర నాయకులు, ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో నిర్వహిస్తున్నామని, ఈ సభకు విప్లవ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పిలుపు నిచ్చారు

నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో సీపీ రెడ్డి సభ కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...మార్క్సిజం-లెనినిజం- మావో ఆలోచన విధానం వెలుగులో పీడిత ప్రజల విముక్తి కొరకు భారత విప్లవోద్యమ నిర్మాణ క్రమంలో కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, చారు మంజుందర్, సత్యనారాయణ సింగ్, దేవులపల్లి వెంకటేశ్వర్ రావు, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, బత్తుల వెంకటేశ్వర్ రావు, చాగంటి, పొట్ల రామనర్సయ్య,జేసీఎస్, శ్రీపాద, మారోజు, రంగవల్లి, మధుసూదన్, విక్రమ్, ధర్మన్న, ఎల్లన్న, దొరన్న, బాటన్న,రవన్న, లింగన్న లాంటి అనేకమంది అమరులయ్యారని, నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నగ్జల్బరీ, శ్రీకాకుళం,గోదారిలోయ ప్రతిఘటన పోరాటాలకు వారధిగా, నాయకులుగా అన్నిరకాల అండదండలందించి విప్లవాల ఖిల్లాగా పేరుగాంచిన నల్లగొండ జిల్లాలో కామ్రేడ్ యానాల మల్లారెడ్డి, చంద్రారెడ్డి, వక్కవంతుల సూర్యం, మొదలు పలస బిక్షం, బూరుగు అంజన్న, జన్ను సార్, గడ్డం అమృతరెడ్డి, పిడమర్తి వెంకన్న, యానాల వీరారెడ్డి,నల్లా జగదీశ్, వీసాల గోవింద్, ఏనుగుల మోహన్ లతో పాటు ఊరూరా దజండ్ల కొద్ది అమరులయ్యారని అన్నారు. వీరంతా తమకోసం కాకుండా పేద ప్రజల కోసం పోరాడినారని, దోపిడీ, పీడన, అసమానతలు రద్దుకావాలని కోరుకున్నారని, హిమాలయ ఔన్నత్యాన్ని కప్పుకొని త్యాగాల సాళ్ళలో వేడి నేత్తురునూ చిందించారని, సామ్యవాదా పూదోటలో పరిమళాలు వెదజల్లిన వాళ్ళని అన్నారు. మృత్యువంటే క్రూరమైనదని తెలిసి కూడా పోరాటంలోకి ఉరికి విప్లవ చైతన్యాన్ని ప్రదర్శించినవారని తెలిపారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాండ్ల సమ్మె, కూలీ రెట్ల పెంపుకోసం ప్రజలను కార్యోన్ముకులను చేసినవాళ్లు, భూస్వాములకు, దొరలకు, దోపిడీ దారుల ఆగడాలకు చరమగీతం పాడినోళ్లని, దేశంలో కొనసాగుతున్న అర్ధ వలస-అర్ధ భూస్వామ్య దోపిడీ వ్యవస్థను కూకటి వేళ్ళతో సహ కూల్చివేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం కావని భావించి ప్రజా విముక్తి కై పోరాడిన సీపీరెడ్డితో పాటు వేలాది మంది అమరులైన వారిని స్మరించు కోవడంలో భాగంగా నవంబర్ 8 న నకిరేకల్ లో, నవంబర్ 9 న నల్లగొండ లో సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు మామిడోజు వెంకటేశ్వర్లు, అంబటి నర్సయ్య, పిట్టల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

నల్లగొండ, నవంబర్ 3 (వార్తా వేదిక సూర్య): నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా



కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ముందు ధర్నా నిర్వహించి హౌసింగ్ డిఎం రాజకుమార్, ఆర్డిఓ అశోక్ రెడ్డి లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. 2017 లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిధిలావస్థకు చేరుతున్నాయని వాటిని లాటరీ ద్వారా ఎంపిక చేసి పేదలకు పంపిణీ చేయాలని 2023లో సిపిఎం కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షల ఫలితంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి విచారణ అనంతరం మూడువేల మందిని అర్హులు గా గుర్తించారని



అన్నారు. వివిధ ఫంక్షన్ హాల్లో అధికారులు ప్రజా ప్రతినిధి సమక్షంలో సీసీ కెమెరాలు నిఘాలో లాటరీ ద్వారా 552 మంది లబ్ధిదారులను గుర్తించారని లబ్ధిదారులను ఎంపిక చేశారని అన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని నల్గొండ కలెక్టరేట్ ముందు ఎమ్మార్వో ఆర్డీవో పెద్ద గడియారం సెంటర్లో అనేక మార్లు ధర్నాలు నిరాహార దీక్షలు చేసిన తర్వాత మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించి పనులు ప్రారంభించారని అన్నారు. 552 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి తక్షణ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఆర్థిక సహకార అందించాలని డిమాండ్ చేశారు.

**నెలాఖరు నాటికి ప్రొసీడింగ్ ఇస్తాం : అధికారులు హామీ**

పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లైఫ్ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 33 ద్వారా ఈ నెలాఖరు నాటికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరుస్తామని పిడి హౌసింగ్ రాజకుమార్ ఆర్డిఓ అశోక్ రెడ్డి లు తెలిపారు డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల కలెక్టరేట్ ధర్నా శిబిరానికి వచ్చి వారి నుండి వినతిపత్రాన్ని స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 33 ద్వారా అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లన్నింటిని లబ్ధిదారులు ఎంపిక చేసి లబ్ధిదారులకు స్వాధీనపరచమని ఇచ్చిన ఆదేశాల ప్రకారం నల్గొండ పట్టణంలో 2023 లో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీనం పరుస్తామని హామీ ఇచ్చారు వారి వెంట పంచాయతీరాజ్ ఈ ఈ నల్గొండ తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ సభ్యులు గంజి రాజేష్, సిరాజుద్దీన్, కీసరి ప్రశాంతి ,గౌసియా ,విజయలక్ష్మి, రజిని, ధనమ్మ గిరిజ పార్వతి లతీఫ్ జహంగీర్ పగిళ్ల శ్రీను, యాదమ్మ ,అనురాధ,వెంకటమ్మ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల భారీ నిరసన దీక్ష

**"చలో హైదరాబాద్" గోడపత్రిక, బ్రోచర్ ఆవిష్కరణ**

చౌటుప్పల్, నవంబర్ 3 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తేదీ 7 నవంబర్ 2025 రోజున పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన భారీ నిరసన దీక్ష కొరకు "చలో హైదరాబాద్"విజయవంతం కొరకు గోడపత్రికలను మరియు బ్రోచర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్యలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల సాధనకై చేపట్టిన భారీ నిరసన దీక్షలో అందరూ పెన్షనర్లు పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా పెన్షనర్లకు నగదు రహిత ఉద్యోగుల ఆరోగ్య పథకం (EHS)లో మరియు సేవలు అందించాలని, పెన్షనర్లకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ ఏక మొత్తంలో చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలు చెల్లించాలని, 01 జూలై 2023 నుండి పే రివిజన్ కమీషన్ అమలు చేస్తూ బకాయిలు చెల్లించాలన్న న్యాయమైన కోరికల సాధనకై చేపట్టిన భారీ నిరసన దీక్షను విజయవంతం చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆర్థిక కార్యదర్శి బడుగు శ్రీరాములు ఉపాధ్యక్షులు నారగోని కృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. బిక్కు నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బద్దం వసంత, ముఖ్య నాయకులు చోల్లేటి రాజయ్య, బాతరాజు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## షాద్ నగర్ సాంఘిక సంక్షేమ శాఖ కాలేజిని ఆకస్మికంగా సందర్శించిన చిన్నారెడ్డి

- కాలేజీ దుస్థితి, ప్రిన్సిపాల్ వ్యవహారంపై సీఎంకు త్వరలో నివేదిక అందిస్తా
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన చిన్నారెడ్డి





**షాద్ నగర్,నవంబరు3 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లోని నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల స్థితిగతులపై, ప్రిన్సిపాల్ వ్యవహారంపై సమగ్రంగా నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి త్వరలోనే అందించనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి తెలిపారు. సోమవారం షాద్ నగర్‌లోని నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ కాలేజిని చిన్నారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ప్రిన్సిపాల్ వైఖరిని నిరసిస్తూ నిన్న 400 మంది విద్యార్థినిలు ఆందోళనకు దిగిన నేపథ్యంలో చిన్నారెడ్డి గురుకుల కాలేజీని సందర్శించారు.

విద్యార్థినుల పట్ల కళాశాలలో ప్రిన్సిపల్ శైలజ ప్రవర్తించిన తీరును, ఇతర వివరాలు సిబ్బంది, విద్యార్థినులను చిన్నారెడ్డి అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. కాలేజీలో విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలేజీ ప్రాంగణం అంతా కలియ తిరిగారు. వాష్ రూమ్స్, తరగతి గదులు అధ్వన్నంగా ఉన్న విషయాన్ని, ఇతర సమస్యలు సీఎంకు ఇచ్చే నివేదికలో ప్రస్తావిస్తానని చిన్నారెడ్డి తెలిపారు.

## రైతులు కన్నీరు పెడుతుంటే సల్మాన్‌ఖాన్‌తో రేవంత్ ఫొటో సెషనా?

**- తెలంగాణ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**యాదాద్రి భువనగిరి జిల్లా,నవంబరు3 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో తుఫాన్‌తో 5 లక్షల ఎకరాల్లో, 3 లక్షల మంది రైతులకు నష్టం. రైతులు కన్నీరు కార్చుతుంటే ముఖ్యమంత్రి ముంబై లో సల్మాన్ ఖాన్‌తో ఫోటోలు దిగటం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. రైతులకు నష్ట పరిహారం రాలేదు. ఎకరాకు 10 వేలు నష్టపరిహారం ఇస్తా అని ఇవ్వలేదు. జూబ్లీ హిల్స్ ఎన్నికల నేపథ్యంలో ఎకరాకు 10 వేలు ఇస్తా అంటున్నారు

మొన్న జరిగిన మే నెలలో 55 వేల ఎకరాల్లో పంట నష్టం, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టం. ఇప్పుడు తుఫాను తో చాలా నష్టం జరిగింది. గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి, పంట నష్టంకు 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసి, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉండి ఎందుకు ఇవ్వటం లేదు.

ఎకరాకు రైతుకు పెట్టుబడి 30 వేలు అవుతుంది. కనీసం పెట్టుబడి నష్టం జరగవద్దు అంటే 30 వేలు పరిహారం ఇవ్వాలి.

## కాంగ్రెస్, బీజేపీల మధ్య పక్కా మ్యాచ్ ఫిక్సింగ్

- ప్రాణహిత-చెవేళ్లను కాంగ్రెస్ పార్టీ ఏటీఎం గా వాడుకుంది
- కాల్వలకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబులు నింపింది
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- చనాకా కొరాటా ప్రాజెక్ట్ సందర్శన

**ఆదిలాబాద్ జిల్లా, నవంబరు3 (వార్త వేదిక సూర్య):** చనాకా కొరటా ప్రాజెక్ట్ 90 శాతం పూర్తైంది. 10 శాతం పనులు కూడా కాంగ్రెస్ చేయటం లేదు. బీఆర్ఎస్ చేసిన ప్రాజెక్ట్ అని పక్కన పెడుతూ రైతులకు అన్యాయం చేస్తున్నారు. ప్రాణహిత-చేవెళ్ల రీ డిజైన్ లో భాగంగానే ఆదిలాబాద్ లో పలు ప్రాజెక్ట్ లు చేపట్టాం . బీఆర్ఎస్ హయాంలో 2 వేల కోట్లు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ఈ బడ్జెట్ లో పెట్టిన రూ. 179 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన మంచిని మంచి.. చెడును చెడు అంట. పత్తి రైతుల సమస్య, చనాకా కొరటా అంశాలపై బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదు?

కాంగ్రెస్, బీజేపీల మధ్య పక్కా మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోంది. మనం ఇప్పుడు కొరాటా గ్రామంలో మనం ఉన్నాం. ఆదిలాబాద్ జిల్లాలోని రైతులకు 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు ఈ ప్రాజెక్ట్ కడతామని నాలుగు దశాబ్దాలు కాలయాపన చేశారు. కాంగ్రెస్, టీడీపీ లు ఈ ప్రాజెక్ట్ పేరు చెప్పి ఓట్లు దండుకున్నాయి. కానీ బీఆర్ఎస్ వచ్చాక చనఖా, కొరాటా ప్రాజెక్ట్ ను 90 శాతం పూర్తి చేసుకున్నాం. ఈ ప్రాజెక్ట్ ఆపరేషన్స్ కూడా జరుగుతున్నాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. కాంగ్రెస్ రైతుల విషయంలో చిత్తశుద్ధితో ఉండి ఉంటే కనీసం ఏటా 10 వేల ఎకరాలకైనా నీళ్లు వచ్చేవి.

ప్రాజెక్ట్ కు సంబంధించి గతేడాది 72 కోట్లు, ఈ ఏడాది రూ. 179 కోట్లు బడ్జెట్ లో పెట్టారు. కానీ ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. బడ్జెట్ లో పెట్టి రైతులను మభ్య పెట్టటం దేనికని అడుగుతున్నా? 90 శాతం పూర్తైన ప్రాజెక్ట్ ను మరో పది శాతం పూర్తి చేయలేరా? ప్రాజెక్ట్ కోసం తీసిన కాల్వల్లో ఓవర్ ఫ్లో అయి పంటలు పాడవుతున్న పరిస్థితి ఉంది. కొరటా గ్రామంలో నిర్వాసితులు 213 మంది ఉన్నారు. వాళ్లకు పరిహారం ఇవ్వాల్సి ఉంది.

కాంగ్రెస్ ప్రయత్నం వచ్చాక కనీసం వాళ్లకు పరిహారం ఇచ్చే పని కూడా చేయలే. మహారాష్ట్ర వైపు ఉన్న చనాఖా గ్రామంలో 1500 ఎకరాల భూ సేకరణ మిగిలి ఉంది. ఇక్కడ ఉన్నది బీజేపీ ఎమ్మెల్యే, మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే ఉంది. ఆయన ఎందుకు అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించి భూ సేకరణ చేయించటం లేదు?మహారాష్ట్ర వైపు రిటైనింగ్ వాల్ కట్టారు. మన వైపు కూడా కట్టాలని రైతులు కోరుతున్నారు.

ఈ ప్రాజెక్ట్ విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యానికి నిరసనగా ఇక్కడే మేము వంటలు చేసుకున్నాం. ప్రాణహిత- చెవేళ్ల రీ డిజైన్ చేసుకున్నందుకే ఆదిలాబాద్ కు నీళ్ల కోసం చనఖా-కొరటా ప్రాజెక్ట్ డిజైన్



చేశారు. ఇందుకోసం బీఆర్ఎస్ ప్రభుత్వమే రూ. 2 వేల కోట్లు మంజూరు చేసింది. బీఆర్ఎస్‌లో ప్రభుత్వంలో జరిగిన మంచిని మంచి...చెడును చెడు అని చెబుతా. ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏనుగు ఎల్లింది. తోక చిక్కింది. వీళ్ల బడ్జెట్ లో పెట్టిన రూ. 179 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుంది. అది కూడా చేయకుండా కాంగ్రెస్ మహాపాపానికి ఒడిగట్టింది. దీనిపై బీజేపీ వాళ్లు ఎందుకు మాట్లాడటం లేదు? ఈ జిల్లాలో పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. ఈ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే బీజేపీ పక్ష నేత కూడా. రాష్ట్రంలో అన్ని అంశాలపై మాట్లాడాల్సిన ఆయన ఎందుకు ఈ ప్రాజెక్ట్ కోసం మాట్లాడటం లేదు.

పత్తి రైతుల సమస్యలపై, చనాకా కొరటా ప్రాజెక్ట్ పై ఆయన మౌనం దేనికి? అసలు ఈ ప్రాజెక్ట్ వద్దకు పాయల్ శంకర్ గారు ఎందుకు రాలేదు? గతంలో ప్రాణహిత-చేవేళ్లను కాంగ్రెస్ పార్టీ ఏటీఎం గా వాడుకుంది. కాల్వలకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబులు నింపింది.

## కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఖట్టర్‌తో ఎం.వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భేటీ



**ఢిల్లీ:** బీదర్ - మహేశ్వరం 765 KV పవర్ గ్రిడ్ వల్ల నష్టపోతున్న తమకు న్యాయం చేయాల్సిందిగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన రైతులు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను విజ్ఞప్తి చేశారు.

బీదర్ - మహేశ్వరం 765 KV పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హై టెన్షన్ విద్యుత్ వలయాల కారణంగా తమ పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది, దీన్ని నివారించి జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే సరిదిద్దాలంటూ మంత్రిని కోరారు.

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామా రావు సూచన మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ల ఆధ్వర్యాన బాధిత రైతులు పలువురు ఢిల్లీలోని శ్రమశక్తి భవన్ లో సోమవారం మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. 765KV బీదర్ - మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విద్యుత్ లైన్ ఏర్పాటు వల్ల తమకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,పిప్పల వెంకటేష్,కడారి రామకృష్ణ,గూడూరు పెంటారెడ్డి, గూద పర్వతాలు, జెల్ల శివరామకృష్ణ, క్యామ సత్యం తదితరులు మంత్రి ఖట్టర్ కు వివరించారు.

ఈ గ్రిడ్ ఏర్పాటు కారణంగా రైతులకు కష్టం కలగకుండా, నష్టం జరుగకుండా చూడాలని, వారికి న్యాయం చేయాల్సిందిగా ఎంపీ రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు కేంద్ర మంత్రి ఖట్టర్ ను కోరారు. రవిచంద్ర, జైపాల్ యాదవ్, రైతులు తన దృష్టికి తెచ్చిన విషయాలను సావధానంగా విన్న మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఉన్నతాధికారులతో సమీక్షిస్తానని బదులిచ్చారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఖట్టర్‌ను శాలువాతో సత్కరించారు.

## లక్ష్యం 120 జీసీసీలు... 1.2 లక్షల ఉద్యోగాలు

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




**హైదరాబాద్, నవంబరు3 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ ప్రస్తుతం విశ్వసనీయత, సమగ్రత, ఇన్నోవేషన్‌కు చిరునామాగా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి నిర్వహణ సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ తమ 'గ్లోబల్ వ్యాల్యూ సెంటర్(జీవీసీ)' ను ప్రారంభించేందుకు హైదరాబాద్‌ను ఎంచు కోవడం ఈ నగర సామర్థ్యానికి నిదర్శనమన్నారు. వాన్‌గార్డ్ ప్రపంచవ్యాప్తంగా 6.4 ట్రిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోందని, అలాంటి సంస్థ మన దగ్గర కార్యకలాపాలు ప్రారంభించడం మనకు గర్వకారణమన్నారు.

ప్రపంచ ఆర్థిక, సాంకేతిక పటంలో "తెలంగాణ" బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. ప్రస్తుతం వరల్డ్ టాప్ - 7 అస్సెట్ మేనేజ్మెంట్ కంపెనీలు హైదరాబాద్ లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ కంపెనీలు 30 ట్రిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తున్నాయని వివరించారు. వచ్చే ఏడాదిలో 120 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల(జీసీసీ)ను ప్రారంభించి... 1.2 కొత్తగా 1.2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ఉద్యోగాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతకు స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ లో అత్యుత్తమ నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు.



ఈ కొత్త జీవీసీ ఇంజనీరింగ్ ఎక్స్ లెన్స్, క్లౌడ్ మోడర్నైజేషన్, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీకి ఒక హబ్‌గా సేవలు అందిస్తుందన్నారు. ఇది వాన్‌గార్డ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌లో నూతన ఆవిష్కరణలకు మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. వాన్ గార్డ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పట్టి "రైజింగ్ తెలంగాణ"లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికతోనే కాంగ్రెస్ అరాచక పాలనకు అంతం

- బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత నవతా రెడ్డి
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్
- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే
- ఈ చేరికలతో బీఆర్ఎస్ రాబోతున్నట్లు ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తోంది



**హైదరాబాద్,నవంబరు3 (వార్త వేదిక సూర్య):** రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ భ్రష్టుపట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేసిన రేవంత్ సర్కార్.. పథకాలన్నీంటిని బంద్ చేసిందని ఫైరయ్యారు.


మహిళలకు రూ.4వేలు, యువతులకు రూ.2500, స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి ఏడు వందల రోజులైనా ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా తులం బంగారం ఇస్తామని చెప్పి, ఇప్పుడు మెడలో చైన్ కూడా లాగేస్తోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు కేటీఆర్. ఇప్పుడు వరుసగా జరుగుతున్న చేరికల కార్యక్రమంతో..రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు. మరో 500 రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకొని రాష్ట్రాన్ని బాగుచేసుకుందామని చెప్పారు.

ఇక.. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు కేటీఆర్. బీఆర్ఎస్ తరఫున బరిలోకి దిగిన మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గోపినాథ్‌ను తలుచుకొని మాగంటి సునీత కన్నీళు పెట్టుకుంటే.. దాన్ని కూడా డ్రామా అంటూ కాంగ్రెస్ నాయకులు నీచ రాజకియాలకు పాల్పడుతున్నారని మండిపడ్డ ఆయన.. అలాంటి కాంగ్రెస్‌కు మహిళలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కోదండరామ్‌తో మంత్రుల భేటీ

**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు**



**హైదరాబాద్, నవంబరు3 (వార్త వేదిక సూర్య):**

జూబ్లీహిల్స్ బైపోల్‌లో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్ లతో మంత్రి వివేక్, అజారుద్దీన్, కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్‌లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం..జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలామంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్ యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.

## ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- ప్రజల ప్రాణాలు కాపాడాలి
- ?ప్రజల దగ్గర టాక్స్ వసూలు చేయడమే కాదు
- ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
- చేవెళ్ల మండలం, మీర్జగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘటనపై ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్,నవంబరు3 (వార్త వేదిక సూర్య):** వెస్ట్ హైదరాబాద్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతుంది. ట్రాఫిక్ కూడా బాగా పెరుగుతుంది. చేవెళ్ల దగ్గర ఆర్టీసీ బస్సు కంకర టిప్పర్ గుద్దుకొని 19 మంది చనిపోవడం అత్యంత బాధాకరం. అందరినీ కలచివేసే ఘటన. ఈ రోడ్డు 2015-16 లోనే నేషనల్ హైవేగా అభివృద్ధి చెందాల్సి ఉండే. కేసులు వేయడం ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పనులు జరగలేదు. దీనివల్ల సామాన్య ప్రజలు బలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తక్షణమే పనులు పూర్తి చెయ్యాలని డిమాండ్ చేస్తున్నా. ప్రజల దగ్గర టాక్స్ వసూలు చేయడమే కాదు. పదే పదే ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ మధ్య రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య పెరుగుతోంది. మొన్న రాజస్థాన్, నిన్న కర్నూల్, ఇవాళ చేవెళ్ళ. ఇంత టెక్నాలజీ వచ్చాక కూడా ఇలా చనిపోవడం సభ్య సమాజం తల దించు కునే పరిస్థితి. నిర్లక్ష్యం వహించకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని రహదారులపై సమీక్ష నిర్వహించి తక్షణమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నాను.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో: రష్మిక

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది. రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.



# శివలో మోహన్‌బాబును రిజెక్ట్ చేసిన వర్మ

తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు రానున్న సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు మీకోసం..





'శివ' సినిమాలో నటించిన నాగార్జున, రఘువరన్, అమల ఇలా ఓ నలుగురైదుగురు మినహాయిస్తే, అందరూ కొత్తవారు. ఇందులోని ఓ పాత్ర కోసం విలక్షణ నటుడు మోహన్‌బాబు పేరును చిత్ర బృందం పరిశీలించింది. అటు దర్శకత్వశాఖతో పాటు, ఇతర టెక్నీషియన్స్ కూడా అప్పుడే ఇండస్ట్రీకి వచ్చారు. ఈ సినిమా కథా చర్చలు జరుగుతుండగా, రఘువరన్ దగ్గర రౌడీగా పనిచేసే గణెళిశ్ పాత్రకు ఎవరిని తీసుకోవాలా?అని చర్చిస్తుండగా, నిర్మాత అక్కినేని వెంకట్ మోహన్‌బాబు పేరును సూచించారు. హీరోకు వార్నింగ్ ఇచ్చే స్థాయి ఉండాలంటే అందరికీ తెలిసిన నటుడు అయితే బాగుంటుందని సలహా ఇచ్చారు. పైగా అప్పటికే ఆయన ప్రతినాయకుడిగా పలు పాత్రల్లో నటించి మెప్పించారు. ఆయనతో తనకున్న పరిచయంతో సులభంగా ఒప్పిస్తానని కూడా చెప్పారు. అయితే, ఇందుకు రాంగోపాల్‌వర్మ ససేమిరా అన్నారు. ఆ పాత్రలో మోహన్‌బాబును పెట్టుకుంటే ఆ సీన్ ఎఫెక్ట్‌వ్‌గా ఉండదని అన్నారట. అందుకు కారణం కూడా వర్మ చెప్పారు. 'తెలుగు ప్రేక్షకులకు మోహన్‌బాబు సుపరిచితులు. ఆయన నటన, డైలాగ్ డిక్షన్ ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి వ్యక్తి 'శివ' పాత్రకు వార్నింగ్ ఇస్తుంటే, ఆ పాత్రలో ప్రేక్షకుడికి మోహన్‌బాబు కనపడతారు తప్ప, కరుడుగట్టిన రౌడీ కనిపించదని వర్మ అన్నారట. దీంతో ఆ పాత్రలో విశ్వనాథ్ అనే నటుడుని తీసుకున్నారు. ఇక 'శివ'లో ఎలాంటి డూప్ లేకుండా నాగార్జున ఒక స్టంట్ చేశారు. లారీని పట్టుకుని సైకిల్‌పై వెళ్లడం. తనని చంపడానికి వచ్చిన రౌడీల నుంచి తప్పించుకునే క్రమంలో పాపను సైకిల్‌పై ఎక్కించుకుని నాగార్జున వెళ్తుంటారు. అప్పట్లో అది అంత డేంజరస్ షాట్ అని వర్మకు అనిపించలేదట. సైకిళ్లపై వెళ్లేవాళ్లు చాలా మంది లారీ చైన్‌లు, బస్సులను పట్టుకుని వెళ్లడం గమనించిన ఆయన అలాంటి సన్నివేశాన్నే ఇందులోనూ తీశారు. నాగార్జున కూడా ఎలాంటి భయం లేకుండా ఆ షాట్ చేశారు. ఇక క్లైమాక్స్‌లో భవంతిపై జరిగే ఫైట్ సీన్‌లో గాలి ఎఫెక్ట్ కోసం పెద్ద ప్రొఫెల్లర్‌ను మోసుకుంటూ పది అంతస్తులు ఎక్కింది చిత్ర బృందం. ఈ ఫైట్ సీక్వెన్స్‌లో నాగార్జున, రఘువరన్ ఒకరి మెడను మరొకరు నొక్కుకుంటూ కనిపిస్తారు. ఈ సన్నివేశం తీసే సమయానికి రఘువరన్‌కు డేట్స్ కుదరలేదు. దీంతో నాగార్జున కనిపించే సీన్‌లో డూప్‌ను పెట్టి, హైదరాబాద్‌లో షూట్ చేయగా, రఘువరన్ కనిపించే సీన్‌ను చెన్నైలో తీశారు.

## అవార్డుల కన్నా ప్రశంసలే మిన్న

**- నటుడు పరేశ్ రావెల్ వెల్లడి**

నటీనటులకు అవార్డుల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలు గొప్పవని నటుడు పరేశ్ రావల్ చెప్పారు. సినీ పురస్కారాల విషయంలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇవే పద్ధతులు ఉన్నాయన్నారు.

నాకు అవార్డుల గురించి అంతగా తెలియదు. కానీ, నేషనల్ అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉంటుంది. ఇతర పురస్కారాలతో పోలిస్తే జాతీయ పురస్కారాల విషయంలో లాబీయింగ్ ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి. ఆస్కార్ అవార్డుల్లోనూ దీనికి ఆస్కారం ఉంది. చిత్రబృందం నెట్‌వర్క్, కొన్ని పార్టీల ద్వారా ప్రయత్నాలు జరుగుతాయి. చిత్రనిర్మాతలు జ్యూరీ సభ్యులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. 'ఇది ఫలనా దర్శకుడి సినిమా' అని ఒక్కోసారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారు' అంటూ తన






అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు అవార్డుల కంటే 'నటన బాగుందని' ప్రశంసలు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. బిరుదులు, ట్రోఫీల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలే ఎక్కువ విలువైనవని తెలిపారు. ఇక 'వో ఛోకరీ', 'సర్' సినిమాల్లో ఉత్తమ నటనకు గాను పరేశ్ 1994లో ఉత్తమ సహాయనటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు.

## చిరంజీవి ఎనర్జీ వీర లెవల్

**మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్**

జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్ము రా' టాక్ షోలో మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. జగపతి బాబు అడిగిన పలు ప్రశ్నలకు డీఎస్పీ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. అలాగే 'అత్తారింటికి దారేది' సినిమాలో 'నిన్ను చూడగానే చిట్టి గుండె' సాంగ్‌ను సరదాగా రోడ్డు మీద నడిచేటప్పుడు రాసినట్లు ఆయన చెప్పారు. తన ఎనర్జీని మ్యాచ్ చేసే హీరో చిరంజీవి అని చెప్పారు. ఆయన ఎనర్జీ మరో లెవల్ అనీ, దాన్ని వర్ణించలేమని అన్నారు దేవి. తన పాటల్లో ఖడ్గంలోని 'నువ్వు నువ్వు' సాంగ్ ఎంతో ఫేమస్ అని, ప్రేమను వ్యక్తపరచడానికి ఆ పాటనే ఎక్కువగా ఉపయోగించు కుంటారని దేవి చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ కావాని కలలు కన్నప్పటి నుంచి నా పాటకు చిరంజీవి డ్యాన్స్ ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూశాను. ఇప్పటికీ చిరంజీవి నా పాటకు డ్యాన్స్ వేస్తే ఆశ్యర్యపోయి చూస్తుంటానన్నాడు. పెళ్లి చేసుకుంటావా? అనే ఆప్షన్ పక్కన ఏది పెట్టినా ఆ ఆప్షన్నే అంగీకరిస్తాను.

అందుకే మీ ప్రశ్నకు సమాధానం ముందు హీరో అవుతాను. చాలా స్క్రిప్టులు వస్తున్నాయి. ఏదైనా కథ నాకు నచ్చితే దానికి ఓకే చెబుతాను. మనం ఏదైనా బలంగా కోరుకుంటే అది నెరవేరుతుందని నేను నమ్ముతా. నాకు ఇళయరాజా దేవుడితో సమానం. ఒక్కసారైనా ఆయన్ని చూడాలి అనుకునేవాడిని. అలాంటిది గతేడాది ఆయన నా స్టూడియోకు వచ్చారు. ఆరోజును ఎప్పటికీ మర్చిపోలేను. ఆర్య సినిమాలో 'అ అంటే అమలాపురం..' అంతకుముందు 'వంగతోట మలుపు కాడా..' అనే పాట కంపోజ్ చేశాను. ఆ సాంగ్ విని సుకుమార్ అలాంటి పాటే కావాలన్నారు. ఆ రెండూ సూపర్ హిట్ అయ్యాయి. సుకుమార్ నాకు సోదరుడితో సమానం అని వెల్లడించారు.




## మనశంకర వరప్రసాద్ బిజీ

సంక్రాంతి బరిలో 'మన శంకరవరప్రసాద్‌గారు'గా సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఈ మూవీ షూటింగ్ శరవవేగంగా సాగుతోంది. ఇప్పటికే చాలా పార్ట్ పూర్తయ్యింది. పాటలు కూడా మంచి రెస్పాన్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో లక్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించుకుంది. చిరుతో పాటు ఫైటర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న ఈ భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ లక్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాలో హీరో వెంకటేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.



# నానికి తల్లిగా సోనాలి కులకర్ణి





సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక

పాత్రలు పోషించారు. ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**